# ప్రజాశక్తి

ప్రతి అక్షరం - ప్రజల పక్షం

సోమవారం 5 జనవరి 2026 8 పేజీలు




ప్రకాశం



బాపట్ల



మార్కాపురం

# సాగు తగ్గిపోతోంది.!



- ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకపోవడం వల్లే..
- వర్షాభావం.. వరదలతోనూ మళ్లీ నష్టాలు
- ఈ ఏడాది రబీ సాగు 49.57 శాతమే..

**ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో**

ఏటికేడు పంటల సాగు పెరగాల్సింది పోయి తగ్గిపోతోంది. ఈ ఏడాది ఖరీఫ్, రబీ సాగు మరీ ఆందోళనగా మారింది. సాగు సగానికి పడిపోయింది. ఖరీఫ్‌లోనూ 50 శాతం లోపే వివిధ పంటలు సాగయ్యాయి. ఇప్పుడు రబీలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఖరీఫ్ సాగు వర్షాలకు దెబ్బతిని పోయాయి. దిగుబడి పూర్తిగా పోయింది. మొంథా తుఫాన్ వల్ల జిల్లాలో 23,086 హెక్టార్లలో వివిధ పంటలు దెబ్బతిన్నాయి. ఇప్పటికీ రైతులకు పరిహారం రాలేదు. ఇక రబీ విషయానికి వస్తే ప్రస్తుతం 49.57 శాతం విస్తీర్ణంలోనే ప్రధాన పంటల సాగు జరిగింది. ఇక పంటలు వేసే సమయం కూడా ముగిసింది. రబీలో 1,43,442 హెక్టార్లలో వివిధ పంటలు సాగుకావాల్సి ఉండగా ఇప్పటి వరకూ 71,106 హెక్టార్లలో పంటలు సాగయ్యాయి. వరి 43.39 శాతం, జొన్న 66.36 శాతం, కంది 10.76 శాతం, శనగ 40.79 శాతం, మినుము 19.33 శాతం, చిరు ధాన్యాలు 26 శాతం విస్తీర్ణంలో సాగయ్యాయి. ఆహారధాన్యాల పంటల సాగు గణనీయంగా పడిపోతోంది. దీని వల్ల ఆహారభద్రతకూ ముప్పు పొంచి ఉంది. దిగుమతులపైనా, ఇతర రాష్ట్రాల ఉత్పత్తులపైనా ఒకరికొకరు ఎదురుచూడాల్సిన పరిస్థితులు వస్తున్నాయి. దీనంతటికీ కారణం ఏ పంటకూ గిట్టుబాటు ధర లేనందున రైతులు సాగుపైనే ఆసక్తి తగ్గించారు. కొందరు కౌలుకు భూములను ఇవ్వాలనే ఆలోచనలోనూ ఉన్నారు. అయితే సాగు ఆశాజనకంగా లేనందున కౌలు రైతులు కూడా ముందుకు రావడం లేదు. దీంతో కొన్ని చోట్ల భూములు సాగుచేయడం లేదు. శనగ సాగు బాగా తగ్గింది. 40.99 శాతమే సాగయింది. కారణం ▶ 2లో

# 'తిమ్మసముద్రం' సంగతేంటి.?

**గ్రామాన్ని బాపట్ల జిల్లాలో చేర్చే విషయమై కసరత్తు**

**ప్రజాశక్తి- బాపట్ల జిల్లా**

జిల్లాల పునర్విభజన అనంతరం బాపట్ల జిల్లా నూతన మ్యాపును రూపొందించారు. అయితే ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలంకు చెందిన తిమ్మసముద్రం గ్రామం ఒక్కటే బాపట్ల జిల్లాలో అంతర్భాగంగా ఉండిపోయింది. సదరు గ్రామం చుట్టూ బాపట్ల జిల్లాకు చెందిన గ్రామాలు ఉండగా ప్రకాశం జిల్లాకు చెందిన తిమ్మసముద్రం ఒక్కటే తెల్లచుక్కగా మ్యాపులో ఉండిపోయింది. జిల్లా సరిహద్దులో ఉన్న చినగంజాం, ఇంకొల్లు మండలాల గ్రామాల మధ్యలో తిమ్మసముద్రం ఉండిపోయింది. ఇలా పక్క జిల్లాకు చెందిన గ్రామం బాపట్ల జిల్లాలో చేరి ఉండటంతో రెవెన్యూ, పోలీసుపరంగా చిక్కులు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ప్రధానంగా ▶ 2లో



# వికలాంగుల సంక్షేమానికి చర్యలు

**బ్రెయిలీ జయంతి వేడుకలలో మంత్రి స్వామి**

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, వికలాంగుల సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి తెలిపారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ డైరెక్టర్ బి.రవి ప్రకాష్ రెడ్డి, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ సంస్థ చైర్ పర్సన్ గుడిపూటి నారాయణ స్వామి, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ సువార్త, ఇతర ప్రముఖులతో కలిసి మంత్రి తొలుత కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు.



ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న మంత్రి స్వామి

# అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలి

- వెనుజులా అధ్యక్షులు మధురో దంపతులను విడుదల చేయాలి...
- సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

వెనుజులాపై అర్ధరాత్రి ఉగ్ర దాడికి తెగబడి, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన అధ్యక్షుడు నికోలాస్ మధురోను, ఆయన సతీమణి సిలియా ఫ్లోరెస్‌ను బంధించేందుకు అమెరికా చేపట్టిన సామ్రాజ్యవాద చర్యలను ఖండిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఒంగోలులో నిరసన కార్యక్రమం చేపట్టారు. నగరంలోని సాగర్ హోటల్ సెంటర్ వద్ద నిర్వహించిన ఈ నిరసనలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొని అమెరికా జోక్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చీకటి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె మాబు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధిక ఆయిల్ నిక్షేపాలను సొంతం చేసుకుని ఆర్థిక మాంద్యం నుంచి గట్టెక్కేందుకు మాదక ద్రవ్యాలున్నాయని సాకు చూపి వెనుజులాపై నియంతలా ఉగ్ర దాడికి తెగబడ్డ ట్రంప్ చర్యలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అప్రజాస్వామికంగా దురాక్రమణకు పాల్పడి మధురో, ఆయన సతీమణిని బంధించిన ట్రంప్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ అమెరికా నియంతృత్వ చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు ఏకం కావాలని అమెరికా నిరంకుశ చర్యలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జాలా అంజయ్య, పెంట్యాల హనుమంత రావు, జి రమేష్, జి శ్రీనివాసులు, నెరుసుల వెంకటేశ్వర్లు, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నిరసన**

వెనుజులాపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దాడి చేసి, ఆ దేశ అధ్యక్షుడిని బందీ చేయడాన్ని ఖండిస్తూ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయం ఎదుట సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి సి.ఎస్. సాగర్ నాయకత్వం వహించారు.

# 'సాగు' తగ్గిపోతోంది.!

(మొదటిపేజీ తరువాయి)

ఇప్పటికే 10 లక్షల క్వింటాళ్లకు పైగానే నిల్వలున్నాయి. ధరల్లేవు. మరోవైపు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. దీని వల్ల రైతులు నష్టపోతున్నారు. పండించి కోల్ట్‌స్టోరేజీల్లో దాచిపెట్టడం కంటే సాగు చేయకుండా వదిలేస్తేనే మంచిదనే అభిప్రాయానికి వచ్చారు. ఈ కారణంతోనే సాగు గణనీయంగా పడిపోయింది. పొగాకు జిల్లాలో కీలక వాణిజ్య పంట. ఈ ఏడాది దిగుబడి తగ్గనుంది. సాగు బాగా తగ్గింది. వర్షాలకూ దెబ్బతిన్నాయి. సాగుపై రైతులు అనాసక్తితో ఉన్నారు. దీనికి ధరల్లేకపోవడమే ప్రధాన కారణం. పొగాకు మార్కెట్ పరిస్థితి ఎలా ఉందో చెప్పాల్సిన అవసరం లేదు. మరోవైపు సిగరెట్లపై జీఎస్టీ పెంచారు. ఒక్క సిగరెట్‌పైనే ధర రూపాయి పెంచారు. అదే పొగాకు రైతులకు కిలోకు గతేడాది కంటే రూపాయి కూడా పెరగలేదు. ఇలా అన్ని రకాల పంటల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఇక వర్షాభావం వల్ల కూడా పంటల సాగు పడిపోతోంది. అధిక వర్షాలూ పంటలను దెబ్బతీస్తున్నాయి. మరో వైపు సాగర్ ఆయకట్టులోనూ సాగు తగ్గుతోంది. నీటిపారుదల వ్యవస్థ నిర్వహణ సక్రమంగా లేకపోవడం. దిగువకు నీటిని తెచ్చే యంత్రాంగం సక్రమంగా లేదు. దీని వల్ల ప్రకాశం జిల్లా ఆయకట్టులో చివరి భూములకు నీరందని పరిస్థితి చాలా ఏళ్లుగా ఉంది. ఇలా అనేక కారణాలతో ఖరీఫ్, రబీలో సాధారణ విస్తీర్ణంలోనూ పంటల సాగు జరగడం లేదు. పంటల సాగు పెరగాల్సి ఉండగా తగ్గుతోంది. ఫలితంగా వ్యవసాయ రంగం ద్వారా వచ్చే స్థూల ఉత్పత్తి ఆదాయం కూడా పడిపోతోంది. గడిచిన అర్ధ సంవత్సరంలో ఈ రంగం నుంచి కేవలం 27.42 శాతమే ఆదాయం వచ్చినట్లు గుర్తించారు. జిల్లా స్థూల ఆదాయంలో వ్యవసాయం రంగం నుంచి తగ్గడానికి కారణం ఈ రంగంలో సంక్షోభమే. పంటల సాగు ఆశాజనకంగా లేకపోవడం, గిట్టుబాటు ధరలు, మార్కెటింగు వ్యవస్థ, పెట్టుబడుల సమస్యలు వంటివే ప్రధాన కారణం. ఈ అంశాల్లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తేనే వ్యవసాయం రంగం ముందుకు పోతుందని పాలకులు గుర్తించాలి.

# 'తిమ్మసముద్రం' సంగతేంటి.?

(మొదటిపేజీ తరువాయి)

శాంతి భద్రతలు, రెవెన్యూ కొలతల విషయాల్లో ఇబ్బందులు తలెత్తుతాయని చెబుతున్నారు. తిమ్మసముద్రం గ్రామానికి ఎగువన ఉన్న సంతరావూరు గ్రామం బాపట్ల జిల్లాలో ఉండగా తిమ్మసముద్రం ప్రకాశంలో ఉంది. ఈ నేపథ్యంలో తిమ్మసముద్రం గ్రామాన్ని బాపట్ల జిల్లాలో చేర్చడం ద్వారా జిల్లా సరిహద్దుల్లో నెలకొన్న సమస్యకు పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు. ప్రధానంగా పోలీసుపరంగా పలు చిక్కులు ఉన్న క్రమంలో ఈ గ్రామం విషయమై ఒక నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నారు.

# రాయల్ గ్రీన్ రిసార్ట్ ప్రారంభం

**ప్రజాశక్తి-గిద్దలూరు**

గిద్దలూరు పట్టణ ప్రజలకు, ప్రయాణికులకు ఆహ్లాదకరమైన వినోదాన్ని, విరామాన్ని అందించేందుకు గిద్దలూరు-ఒంగోలు హైవేపై చెర్లోపల్లి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన 'రాయల్ గ్రీన్ రిసార్ట్' ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. గిద్దలూరు పట్టణానికి చెందిన బిల్డర్ తురిమెల్ల సురేష్ ఈ రిసార్ట్‌ను అత్యున్నత ప్రమాణాలతో నిర్మించగా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిసార్ట్‌ను ప్రారంభించారు. అనంతరం రిసార్ట్ ప్రాంగణాన్ని పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. గిద్దలూరు వంటి ప్రాంతాల్లో ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సమయాన్ని గడపడానికి, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం ఎదురు చూస్తుంటారని, అటువంటి వారి కోసం రాయల్ గ్రీన్ రిసార్ట్ ఒక చక్కని వేదిక అవుతుందని అన్నారు. పట్టణ కాలుష్యం, శబ్ద కాలుష్యానికి దూరంగా, పచ్చని ప్రకృతి మధ్య ఈ రిసార్ట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి



రిసార్ట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

నూతన నిర్మాణాలు రావడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడటమే కాకుండా, ప్రాంత అభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. నాణ్యమైన సేవలు అందిస్తూ వినియోగదారుల మనసు గెలవాలని కోరుకుంటూ, నిర్వాహకులు తురిమెల్ల సురేష్‌కు అభినందనలు తెలిపారు. అధునాతన వసతులు, రుచికరమైన ఆహారం, ఆహ్లాదకరమైన పరిసరాలతో ఈ రిసార్ట్ గిద్దలూరు ప్రాంతంలో ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ నాయకులు దప్పిలి భాస్కర్‌రెడ్డి, దప్పిలి కాశిరెడ్డి, పాలుగుళ్ల చిన్న శ్రీనివాసరెడ్డి, బిల్లా రమేష్ యాదవ్, వేములపాటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

**ప్రజాశక్తి-సిఎస్ పురం**

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు బిఎస్ఆర్ మెగా క్రికెట్ టోర్నమెంట్ కరపత్రాన్ని స్థానిక టిడిపి పార్టీ కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షులు రమేష్, పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, మండల నాయకులు మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ల నారాయణరెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బొర్రాజు శ్రీనివాసులు సిఎస్ పురం పట్టణ అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి మండల సీనియర్ నాయకులు ఎన్ సి మాల కొండయ్య మన్నేపల్లి శ్రీనివాసులు ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏసురత్నం మైనార్టీ సెల్ అధ్యక్షులు కూటగుళ్ల మహబూబ్ బాషాపోకల మాలాద్రి చావా చంద్రశేఖర రావు చావా సుబ్బయ్య పటాన్ ఖాజా బండారు వెంకటరామయ్య, తోట చిన్నా పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎస్ఐ

**ప్రజాశక్తి మద్దిపాడు**

ట్రాఫిక్ ఉల్లంఘనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని ఎస్సై వెంకట సూర్య అన్నారు. గ్రోత్ సెంటర్, సీతారాంపురం కోస్టల్ సెంటర్లలో ఆదివారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట సూర్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజ్ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు చెప్పారు. ట్రాఫిక్ ఉల్లంఘనలు అతిక్రమిస్తే ఏ విధమైన చర్యలు తీసుకుంటారు, వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయి అనే విషయాలపై వారికి అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు తమ వంతు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్ఐ వెంట నేషనల్ హైవే అథారిటీ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినది

బేస్తవారిపేట పట్టణంలోని బీసీ కాలనీలో నివాసముంటున్న ఈపనగండ్ల మస్తాన్ వలి తండ్రి పకీరయ్య అనే వ్యక్తికి చెందిన పాస్ పోర్ట్ పోయినది. బేస్తవారిపేట నుండి గిద్దలూరు వెళ్లేందుకు బస్టాండుకు వెళ్తుండగా మార్గమధ్యంలో జారి పోయినవి. పాస్‌పోర్ట్ నెంబర్:C6770834. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

**ఈపనగండ్ల మస్తాన్ వలి,**
బీసీ కాలనీ,
బేస్తవారిపేట గ్రామం,
సెల్ నెంబర్ : **9494146000.**

## పాస్‌పోర్ట్ పోయినది

బేస్తవారిపేట పట్టణంలోని టైలర్స్ కాలనీలో నివాసముంటున్న బనగానపల్లి కలాం భాష తండ్రి కాసిం వలి అనే వ్యక్తికి చెందిన పాస్ పోర్ట్ పోయినది. బేస్తవారిపేట నుండి గిద్దలూరు వెళ్లేందుకు బస్టాండుకు వెళ్తుండగా మార్గమధ్యంలో జారి పోయినవి. పాస్‌పోర్ట్ నెంబర్ :C7886765. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరు.

**బనగానపల్లి కలాం భాష**
టైలర్స్ కాలనీ,
బేస్తవారిపేట గ్రామం,
సెల్ నెంబర్ : **9573968841.**

---

**మహారాజశ్రీ**
**మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో**
**ఎ.ఎస్. 4/2018**

షేక్ నబీయాబి .......... అప్పిలెంట్
వర్సెస్
అనమలమూరి మౌలాలి వగైరా ..... రెస్పాండెంట్లు

**టు,**
**17వ రెస్పాండెంట్:**
మలసాని మల్లేశ్వరి, తండ్రి: లేట్ గురవారావు,
అలియాస్ చిన్న గురవయ్య.
**18వ రెస్పాండెంట్:** మలసాని రామక్రిష్ణ;
తండ్రి: లేట్ గురవారావు,
అలియాస్ చిన్న గురవయ్య.
**21వ రెస్పాండెంట్:**
మలసాని బాలక్రిష్ణ; తండ్రి: లేట్ గురవారావు,
అలియాస్ చిన్న గురవయ్య.
అందరి నివాసం: డోర్ నెం: 8/25, బ్రహ్మంగారి గుడి దగ్గర, పడమటి బజారు, దర్శి పోస్టు అండ్ మండలం, ప్రకాశం జిల్లా.

ఈ నెంబరు అప్పిలెంట్ దర్శి సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఫైలులోని ఓ.ఎస్. 17/2008 దావాలో 3-10-2017వ తేదీన చెప్పబడిన తీర్పుపై ఈ అప్పిలెంట్ ఈ అప్పీలును దాఖలు చేసినందున, సదరు అప్పీలు దావాలో మీరు హాజరగుటకు 30-01-2026వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించబడును.

**// కోర్టు వారి ఉత్తర్వులతో //**

ఇట్లు
**పురాణం సుబ్రహ్మణ్యం**
**అప్పిలెంట్ తరపు అడ్వకేట్,**
**మార్కాపురం.**

---

**మహారాజశ్రీ**
**మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**ఓ.ఎస్. 31/2023**

జంకె వెంకటరెడ్డి ...... వాది
వర్సెస్
కందుకూరి పెద్ద కాశయ్య ...... ప్రతివాది

టు,
కందుకూరి పెద్ద కాశయ్య,
తండ్రి: అడివయ్య
పి.ఎస్.కొత్తపల్లి గ్రామం,
పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా .

పై నెంబరు దావాలో వాది ప్లయింట్ పరిహారం రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసినందున, సదరు దావాలో నీవు హాజరగుటకు 09-01-2026వ తేదీకి వాయిదా వేయడమైనది. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పైకోర్టు వారి ఎదుట నీవు స్వయముగా గానీ, అడ్వకేట్ ద్వారా గానీ హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల నీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

**// కోర్టు వారి ఉత్తర్వులతో //**

ఇట్లు
**పురాణం సుబ్రహ్మణ్యం**
**వాది తరపు అడ్వకేట్,**
**మార్కాపురం.**

---

**మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**
**O.S.No : 01/2016**

సయ్యద్ ఖాజా నాయబ్ రసూల్ .. వాది
ఎదిరి
సయ్యద్ కరిముల్లా మరి ఒకరు .. ప్రతివాదులు

**టు,**
**2వ ప్రతివాది**
సయ్యద్ ఖుర్షిద్ బేగం భర్త అజీజ్ అహమ్మద్,
నాయక్ వీధి, కంభం గ్రామం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలో దావా పరిహారం కోరుతూ వాది మీపై దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు తేదీ:28-01-2026కి వాయిదా వేసి యున్నారు. కావున పైతేదీన ఉదయం 10-30 నిమిషాలకి పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు అక్షేపణలు వున్నట్లయితే తెలుపుకునేది. లేనిచో దావా మీపరోక్షమందు తీర్మాణించబడునని ఇందు మూలముగా తెలుపడమైనది.

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

గిద్దలూరు
**తేదీ : 04-01-2026** ఇట్లు
**శివపురం విజయ భాస్కరరావు,**
**అడ్వకేట్, గిద్దలూరు.**
సెల్ నెం. **9866391691**

---

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ,**
**ఒంగోలు**
**O.S.No.35/2025**

నూరుభాషు షమీమూన్ .... వాది
వర్సెస్
పోకూరి కృష్ణా రావు మరియు వగైరాలు
.... ప్రతివాదులు

***To***
ఆలూరి రామ బ్రహ్మచారి S/o వీరభద్రాచారి,
హిందూ, 76 సం, బిజినెస్ & రియల్ ఎస్టేట్ బ్రోకర్,R/o #8-164(28), ముంగమూరు రోడ్డు,
లాయరుపేట (P.O), ఒంగోలు,
ప్రకాశం జిల్లా-523002.

పై దావా లో మీకు ఎన్ని పర్యాయాలు సమన్లు పంపిననూతిరస్కరించిఉన్నారు. ఈసమన్లు తీసుకున్న వెంటనే స్వయముగా మీరు గాని,మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున విమర్శ చేసి తీర్మానించబడునని పత్రికా ముఖముగా తెలియజేయడమైనది.

**వాయిదా : 07-01-2026.**
**ఒంగోలు**
**తేది:05-01-2026.**

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

ఇట్లు
**దేగల రాజేంద్ర ప్రసాద్,**
**B.Com, B.E d, L L.B.,**
**వాది తరఫు న్యాయవాది, ఒంగోలు**

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అద్దంకి**
**O.S. No:169 /2014**

మువ్వా రామాంజనేయులు ... వాది
మరియు
మువ్వా అంకయ్య మరియు మరికొందరు
....ప్రతివాదులు

***To***
**D7)** చెన్నుపాటి సుజాత
W/o సురేష్, రావినూతల గ్రామం,
కొరిశపాడు మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు దావా తాలూకా మీరు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారని శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల మేరకు మీరు తేది : 28-01-2026న ఉదయం 10.30 నిమిషాల నుండి 5.00 గంటల లోపు పైకోర్టు వారి ఎదుట హాజరై తమ ఆక్షపణలు తెలుపు కొనవలెను. లేనిచో దావా మీ పరోక్షముగా తీర్మా నించబడును.

**వాయిదా తేది : 28-01-2026**

**// శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వులతో //**

**మోతుకూరి సుభాష్ బాబు**
**మద్దినేని గృహలక్ష్మి**
**న్యాయవాదులు, అద్దంకి**

---

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ,**
**ఒంగోలు**
**I.A.No.396/2025**
**in**
**O.S.No. 35/2025**

నూరుభాషు షమీమూన్ .... వాది / పిటీషనరు
వర్సెస్
పోకూరి కృష్ణారావు మరియు వగైరాలు
.... ప్రతివాదులు/ రెస్పాండెంట్స్

***To***
ఆలూరి రామ బ్రహ్మచారి S/o వీరభద్రాచారి,
హిందూ, 76 సం, బిజినెస్ & రియల్ ఎస్టేట్ బ్రోకర్, R/o #8-164(28), ముంగమూరు రోడ్డు,
లాయరుపేట (P.O), ఒంగోలు,
ప్రకాశం జిల్లా-523002.

పై దావా/నోటీసు లో మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపిననూతిరస్కరించిఉన్నారు. ఈసమన్లు తీసుకున్న వెంటనే స్వయముగా మీరు గాని,మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున విమర్శ చేసి తీర్మానించబడునని పత్రికా ముఖముగా తెలియజేయడమైనది.

**వాయిదా : 07-01-2026.**
**ఒంగోలు**
**తేది:05-01-2026.**

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

ఇట్లు
**దేగల రాజేంద్ర ప్రసాద్,**
**B.Com, B.E d, L L.B.,**
**వాది తరఫు న్యాయవాది, ఒంగోలు**

---

**మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు ,**
**ఒంగోలు**
**I.A. No.395/2025**
**in**
**O.S.No.35/2025**

నూరుభాషు షమీమూన్ .... వాది / పిటీషనరు
వర్సెస్
పోకూరి కృష్ణా రావు మరియు వగైరాలు
.... ప్రతివాదులు/ రెస్పాండెంట్స్

***To***
ఆలూరి రామ బ్రహ్మచారి S/o వీరభద్రాచారి,
హిందూ, 76 సం, బిజినెస్ ఢరియల్ ఎస్టేట్ బ్రోకర్, R/o #8-164(28), ముంగమూరు రోడ్డు,
లాయరుపేట (P.O), ఒంగోలు,
ప్రకాశం జిల్లా - 523002.

పై దావా/నోటీసు లో మీకు ఎన్ని పర్యాయాలు నోటీసులు పంపిననూతిరస్కరించిఉన్నారు. ఈసమన్లు తీసుకున్న వెంటనే స్వయముగా మీరు గాని,మీ వకీలు ద్వారా గాని హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున విమర్శ చేసి తీర్మానించబడునని పత్రికా ముఖముగా తెలియజేయడమైనది.

**వాయిదా : 07-01-2026.**
**ఒంగోలు**
**తేది:05-01-2026.**

**// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //**

ఇట్లు
**దేగల రాజేంద్ర ప్రసాద్,**
**B.Com, B.E d, L L.B.,**
**వాది తరఫు న్యాయవాది, ఒంగోలు**

# 230 గ్రామాలకు ఆగిన నీటి సరఫరా

## సాగర్ పైపులైనుకు లీకుల ఫలితం



పైప్‌లైను లీకై వరి పొలాలలో చేరిన నీరు

**ప్రజాశక్తి-పీసీపల్లి**

సాగర్ నీరు వచ్చే పైపులకు లీకులు ఏర్పడడంతో 230 గ్రామాలకు గత నాలుగు రోజులుగా నీటి సరఫరా ఆగిపోయింది. కనిగిరి నియోజకవర్గంలో 200 గ్రామాలు, కొండేపి నియోజకవర్గంలోని మర్రిపూడి మండలం చుట్టుపక్కల 30 గ్రామాలకు నీళ్లు ఆగిపోయాయి. డిసెంబర్ 29వ తేదీన మర్రిపూడి మండలం గంగపాలెం చెరువులో సాగర్ నీరు వచ్చే పైప్‌లైన్‌కు రెండు మూడు చోట్ల లీకులు పడ్డాయి. చెరువులో మూడు అడుగుల మేర నీరు ఉండటం, పైపు లీకులు పడింది గుర్తించలేకపోవడం మూలంగా మరమ్మతులు చేయలేకపోతున్నారు. రామతీర్థం నుంచి కనిగిరికి వచ్చే సాగర్ నీరు పైపులైను జిఆర్‌పి పైపులైను. ఈ పైపులైను 37 కిలోమీటర్ల దూరం ఉంది. పైపులైను ఏర్పాటు చేసినప్పటి నుంచి కనీసం వారానికి రెండు రోజుల్లో ఎక్కడో ఒకచోట 35 కిలోమీటర్ల దూరంలో ఎప్పుడూ లీకులు పడుతున్నాయి. అధికారులు కూడా మరమ్మతులు చేయించడమే తప్ప, శాశ్వత పరిష్కారం చేపట్టలేదు. పైపులైను వేసినప్పుడు చెరువులో నీరు లేకపోవడం వలన చెరువుకు నీరు రాదనే ఉద్దేశంతో పైపులైన్ వేశారు. కానీ 20 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం మాత్రమే గంగపాలెం చెరువు నిండింది. జిఆర్‌పి పైపులైను లీకుపడిన పైపులు మరమ్మతు చేయాలంటే ముందుగా పైపుల్లోకి నీరు రాకుండా ఆపాలి. ఎక్కడ లీకు పడింది, ఎక్కడ ఆపాలి అనేది కూడా అధికారులకు అర్థం కాని పరిస్థితి. ఏదేమైనప్పటికీ మరమ్మతులకు గురి కావటం అధికారులు పైపు లీకులు గుర్తించి మరమ్మతులు త్వరగా చేయకపోవడం వలన 230 గ్రామాలకు నీరు అందటం లేదు. ప్రధానంగా పీసీ పల్లి మండలంలో సుమారు 29 గ్రామాలకు నీరు వస్తున్నాయని అధికారులు అంటున్నారు. మండలంలోని కిడ్నీరోగులు అధికంగా ఉన్నారు. సాగర్ నీరు తాగటం వలన కిడ్నీ చెడిపోవని, కిడ్నీ రోగులకు కూడా కొంత ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వ వైద్యులు తెలిపారు. సాగర్ నీటిని వంటకు ఉపయోగించాలని చెబుతున్నారు. మరమ్మతులు గురికావడంతో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. కాంట్రాక్టర్‌ను ఫోన్లో సంప్రదించగా పైపులైను మరమ్మతులకు గురయింది అనే తెలిపారు కానీ మరమ్మతులు చేయించే విషయం చెప్పటం లేదు. కనిగిరి నియోజకవర్గం మార్కాపురం జిల్లాలోకి మారటం వలన అధికారులు కూడా తమ బాధ్యత కాదంటూ తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. అధికారులు స్పందించి త్వరలోనే మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మరమ్మతులు చేస్తాం: ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ విశ్వనాథరెడ్డి

గంగపాలెం చెరువులో జిఆర్‌పి పైపులైను మూడుచోట్ల లీకులు పడ్డాయి. వాటికి త్వరలోనే మరమ్మతులు చేసి నీటిని అందిస్తాము.

# 11 నుంచి జాతీయస్థాయి ఎడ్ల పందేలు

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యర్రగొండపాలెంలో వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఎడ్ల పందేలు గ్రామీణ క్రీడలకు, సంప్రదాయాలకు మరింత ఊపునిచ్చేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన ఎడ్లకు రూ.14.85 లక్షల వరకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రకటించారు. ఆదివారం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డులోని స్విమ్మింగ్ పూల్ పక్కల గల స్థలంలో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 14వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు నాలుగు విభాగాలుగా ఈ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా పేరుగాంచిన, వివిధ విభాగాలకు చెందిన ఎడ్లు ఈ పోటీల్లో పాల్గొననున్నాయని చెప్పారు. ప్రతి విభాగంలో తొమ్మిది బహుమతులు అందజేస్తామని, గ్రామీణ క్రీడలకు ప్రోత్సాహం ఇవ్వడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎడ్ల పందేల్లో పాల్గొనదలచిన యజమానులు, నిర్వాహకులు పూర్తి వివరాల కోసం రాయపాటి విశ్వేశ్వరరావు సెల్ 98495 62652/ 94412 92169, తోట శ్రీనివాసులు, గోపు వెంకటరెడ్డి సెల్ 94417 86655 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, వైసిపి మండల కన్వీనర్లు ఏకుల మునులారెడ్డి, దోమకాళ్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, నాయకులు గుమ్మా యల్లేష్, కందూరి గురు, కందూరి కాశీ, పబ్బిశెట్టి శ్రీను, రాంబాబు, మెడబలిమి రాజశేఖర్, షేక్ ఖాసింపీరా, మిడతా నరసింహారావు, గోపు వెంకటరెడ్డి, సింగా ప్రసాద్, రాములు నాయక్, హరిబాబు నాయక్, లింగంగుంట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రజాశక్తి-కంభం**

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో కేతం శీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి నందమూరి తారక రామారావు క్రికెట్ టోర్నమెంట్ ఆటల పోటీలను గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ప్రారంభించారు. మొదటి బహుమతి రెండు లక్షల రూపాయలు రెండవ బహుమతి లక్ష రూపాయలు ఈ ఆటల పోటీలు ఈనెల 18వ తేదీన ఫైనల్ మ్యాచ్లో గెలిచిన వారికి మొదటి మరియు రెండవ బహుమతులు అందజేస్తారు. మొదటిరోజు ప్రొద్దుటూరు మరియు ఎర్రగొండపాలెం టీములు ఆటలో పాల్గొన్నాయి. శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి టాస్ వేసి క్రికెట్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కంభం మండలం టిడిపి నాయకులు శ్రీను, మాధవ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నేరం

**ప్రజాశక్తి-కందుకూరు**

లీగల్ లిటరసీ క్యాంప్ సందర్భంగా జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సు. లీగల్ లిటరసీ క్యాంప్ సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు కందుకూరు పట్టణంలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోమండల న్యాయ సేవా అధికార సంఘం వారి ఆధ్వర్యంలో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్న మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ మాట్లాడుతూ మండల లీగల్ సెల్ అథారిటీ తరపున న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించి బాల బాలికలను చైతన్యవంతం చేస్తున్నామని దానిలో భాగంగా ఈరోజు బాల్య వివాహాల నిషేధం చట్టం గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ చట్ట ప్రకారం బాలికలు కనీసం 18 సంవత్సరాల వయసు నిండిన తర్వాత మాత్రమే వివాహం తలపెట్టాలని కుటుంబములోని తల్లిదండ్రులు పెద్దలు అందరూ కూడా బాలికలను చదివించి ప్రోత్సహించవలసిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మైనర్ బాలికల వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి అధ్యక్షత వహించారు.

## సైన్స్‌తో అభివృద్ధి: జెవివి

**ప్రజాశక్తి-పామూరు**

జన విజ్ఞాన వేదిక క్యాలెండర్ ఆదివారం చైతన్య హాస్పిటల్‌లో ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా జెవివి గౌరవాధ్యక్షులు డాక్టర్ చెన్నకృష్ణయ్య మాట్లాడుతూ సైన్స్ వలన అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మూఢనమ్మకాలను పారద్రోలడమే జేవీవీ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రామారావు, ఉదయ్‌కిరణ్, జెవివి జిల్లా కమిటీ సభ్యులు కే శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్‌రెడ్డి సిఎస్ పురం యుటిఎఫ్ మండల అధ్యక్షులు వెంకట్రావు, కె నాగిరెడ్డి, పాల్గొన్నారు.

## ఐద్వా క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-పామూరు**

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) క్యాలెండర్‌ను ఆదివారం ఎస్ఐ కట్ట అనూక్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు సయ్యద్ షమీ మాట్లాడుతూ మండలం లో బెల్ట్ షాపులు జోరుగా కొనసాగుతున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు. తెల్లవారుజాము నుంచి షాపుల పక్కన విచ్చలవిడిగా మద్యం అమ్ముతుంటే ఎక్సైజ్ అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరమన్నారు. ఎస్ఐ మాట్లాడుతూ త్వరలో అక్రమ బెల్ట్ షాపులను అరికడతామని తెలిపారు. క్యాలెండర్ ఆవిష్కరణలో ఖాదర్, మస్తానమ్మ, శివకుమారి, శ్రీలక్ష్మి, గురవమ్మ, రమిజా పాల్గొన్నారు.

## ఘనంగా లూయిా బ్రెయిలీ జయంతి

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

కంటి చూపు లేని వారికి చదువు అనే వెలుగును అందించిన లూయిా బ్రెయిలీ 217 జయంతిని శింగరాయకొండలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా లూయిా బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో అజీమ్ మాట్లాడుతూ కంటిచూపు లేనివారు సాధారణ ముద్రిత అక్షరాలను చదవలేని పరిస్థితిలో బ్రెయిలీ రూపొందించిన ఆరు చుక్కల అక్షర విధానం విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిందని అన్నారు. ఆరు పాయింట్లను వివిధ రకాలుగా వినియోగించి మొత్తం అక్షరాలను రూపొందించడం ద్వారా చూపు లేని వారికి స్వయంగా చదువుకునే అవకాశం కల్పించారని తెలిపారు. ఒక చుక్క నుంచి ఆరు చుక్కల వరకు ఉపయోగించి ఇంగ్లీష్ అక్షరాలన్నింటినీ రూపొందించడం గొప్ప ఆవిష్కరణగా పేర్కొన్నారు. బ్రెయిలీ విధానం వల్ల నేటి సమాజంలో చూపు లేని వారు కూడా విద్యను అభ్యసించి, ఉన్నత స్థాయికి ఎదుగుతున్నారని అజీమ్ అన్నారు. లూయిా బ్రెయిలీ చేసిన సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు.

## శ్మశాన భూమికి స్థలం కేటాయించండి

**ప్రజాశక్తి-తర్లుపాడు**

మండల కేంద్రమైన తర్లుపాడు నాయుడు పల్లి కాలనీ వాసులకు స్మశాన స్థలాన్ని కేటాయించాలని మండల జనసేన నాయకులు వెలుగు కాశీరావు కోరారు. ఆయన శనివారం ఎంపీడీవో ఒంగోలు అన్నమ్మను, తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి, దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ఎంపీడీవోను కలిసి తర్లుపాడు రెవెన్యూ ఇలాఖాలో సర్వే నెంబర్ 82/1 లోని య. 1.76 సెంట్లు భూమిని గత 50 సంవత్సరాలుగా నాయుడుపల్లి కాలనీవాసులు శ్మశాన భూమిగా వినియోగించుకుంటున్నారని, ఆ భూమిని వారికి శ్మశాన వాటికగా రికార్డుల్లో చేర్చాలని కోరారు. స్థానిక రైల్వే గేటు వద్ద రజక కాలనీలో, నాయుడుపల్లి కాలనీలో తరచుగా నీటి సమస్యలు వస్తున్నాయని, వాటిని పరిష్కరించేందుకు పంచాయతీకి భారీగా ఖర్చు అవుతుందని, శాశ్వత పరిష్కారం చూపాలని ఎంపీడీవో అన్నమ్మను కోరారు. అనంతరం తహశీల్దార్ కేకే కిషోర్ కుమార్‌ను కలిశారు. తహశీల్దార్ ప్రస్తుతం ఉన్నతాధికారులను సంప్రదించి ఆ భూమిని శ్మశాన వాటికగా ఉపయోగించుకునే వీలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## వాహనం ఢీకొని జింక మృతి

**ప్రజాశక్తి-వలేటివారిపాలెం**

మండలంలోని అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక మృతి చెందిన సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫారెస్ట్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని వలేటివారిపాలెం పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చెన్నకేశవులుకు సమాచారం అందించారు. వలేటివారిపాలెం ఏడీ చెన్నకేశవులు ఆదేశాల మేరకు పోకూరు పశువైద్యాధికారి సుధాకర్ వలేటివారిపాలెం ఏరియా పశువైద్యశాలలో మృతి చెందిన జింకకు శవ పంచనామా చేసి ఫారెస్ట్ అధికారులకు అప్పగించారు. ఫారెస్ట్ అధికారులు జింకను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ హనుమంతరావు, మొబైల్ వాహనం పశు వైద్యశాల వాసంతి, సిబ్బంది కిరణ్ అభి తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈవోలను కలిసిన యుటిఎఫ్ కార్యవర్గం

**ప్రజాశక్తి-చీమకుర్తి**

చీమకుర్తి మండల యుటిఎఫ్ నూతన కార్యవర్గం ఎంఈవోలు డివిఎల్ నరసింహారావు, కే శివాజీలను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక ఎంఆర్‌సిలో కలిసి నూతన కార్యవర్గం పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవోలు డివిఎల్ నరసింహారావు, కే శివాజీలు మాట్లాడుతూ మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయాలని, సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యాభివృద్ధి పథకాలను కట్టుదిట్టంగా అమలు చేసేలా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రోజా రావు, చలువాది శ్రీను, మహిళా అధ్యక్షురాలు వై ఉమాదేవి, ఉపాధ్యక్షులు మన్నం శ్రీనివాసరావు, మహిళా ప్రతినిధి చల్లా పద్మావతి, సంపూర్ణ, సత్యవతి, శివ పార్వతి, మాధవి, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, నాయకులు నాగార్జున, బ్రహ్మయ్య, జనార్ధన్ రావు, అక్బర్, బి ఆంజనేయులు, జీవీ, శిలార్, వీరారెడ్డి, పీరు సాహెబ్ పాల్గొన్నారు.

## వాసవీ ప్రభకు అభినందన

**ప్రజాశక్తి-కందుకూరు**

కూచిపూడి నాట్య ప్రదర్శనలో గిన్నిస్ రికార్డు సాధించిన నటరాజ నాట్య మండలి బృందంలో నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ 3వ తరగతి విద్యార్థిని డి వాసవి ప్రభ బహుమతి సాధించడం పట్ల స్కూల్ డైరెక్టర్ వి షాలినిరెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదివారం అభినందన సభ జరిగినది. ఈ సందర్భంగా డైరెక్టర్ వి షాలినిరెడ్డి మాట్లాడుతూ మా స్కూలు విద్యార్థిని సాధించిన విజయానికి అభినందనలు తెలియజేస్తూ స్కూలుకు గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థినికి అభినందనలు తెలియజేసిన వారిలో నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపల్ ప్రకాష్, యాజమాన్యం వి మర్రెడ్డి, కరణం శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఉన్నారు..

## ఫ్లెక్సీల ఏర్పాటులో ఘర్షణ

**ప్రజాశక్తి-పొన్నలూరు**

మండలంలోని చెన్నుపాడు గ్రామంలో టిడిపి వర్గీయులకు, వైసిపి వర్గీయులకు ఫ్లెక్సీల ఏర్పాటు విషయంలో ఘర్షణ చోటు చేసుకుంది. టిడిపి ఫ్లెక్సీలను వైసిపి వర్గీయులు చింపారని ఆ గ్రామ టిడిపి నాయకులు కాలే నరేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి ఫ్లెక్సీలను వైసిపి నాయకులే చింపుకొని అధికార పార్టీపై బురద జల్లడం సమంజసం కాదని నరేంద్ర విమర్శించారు. ఈ విషయంపై పోలీసులు చొరవ తీసుకొని గ్రామంలో వివాదం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఫ్లెక్సీల ధ్వంసంపై ఫిర్యాదు

**ప్రజాశక్తి-నాగులుప్పలపాడు**

నాగులుప్పపాడు మండలం ఈదుమూడి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం రాత్రి ధ్వంసం చేయడంపై వైసిపి నేతలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆదివారం ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీమన్నారాయణ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కుమ్మారి సుధాకరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు యడవల్లి మోహన్ రావు, జనరల్ సెక్రటరీ అక్కి సాంబయ్య పాల్గొన్నారు.



సావిత్రిబాయికి నివాళులర్పిస్తున్న దృశ్యం

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**ప్రజాశక్తి - చుండూరు**

యుటిఎఫ్ ఆధ్వర్యంలో భారత దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే జయంతిని మండూరు ఆర్‌యుఆర్ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసర రచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. 4వ తరగతి విద్యార్థిని ఇవాంక చేతన్‌తో సావిత్రి బాయి పూలే వేషధారణ, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని కె నాగమల్లేశ్వరిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కె రంగారావు, యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి డివికె నాగేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శి ఎ బాల సుబ్రహ్మణ్యం, సహాధ్యక్షులు కె నాగ మల్లేశ్వరి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు వెంకటాచలం, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మెటీరియల్ అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

## అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - అద్దంకి**

అవకాశాలను విద్యార్థులు వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని గాడేపల్లి దివాకర్ దత్తు అన్నారు. రొటేరియన్ దివాకర్ దత్తు సౌజన్యంతో సింగరకొండ గురుకుల పాఠశాలలోని 72 మంది 10వ తరగతి విద్యార్థినులకు యుటిఎఫ్ స్టడీ మెటీరియల్ ఆదివారం అందజేశారు. రోటరీ ప్రెసిడెంట్ బిఎస్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ ఈ మెటీరియల్‌ను వినియోగించి ఉన్నత మార్కులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో రోటరీ సభ్యులు సందిరెడ్డి శ్రీనివాసరావు, మహమ్మద్ రఫీ, అంజద్ భాష, మహాలక్ష్మరెడ్డి, చప్పిడి వీరయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహశీల్దారు నెహ్రూ బాబు

## రెవెన్యూ క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాశక్తి - అమృతలూరు**

భూసమస్యలు, రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లను ఏర్పాటు చేసిందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు నెహ్రూ బాబు సూచించారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద విఆర్‌ఒలు, సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయ ప్రాంగాణంలో ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లు నిర్వహించ నున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలు, రైతులు, భూ యజమానులు సమస్యలను రెవెన్యూ క్లినిక్‌లో దాఖలు చేసుకుని పరిష్కరించుకోవాని అవగాహన కల్పించాలని అన్నారు. భూ సమస్యలను విచారించి తక్షణ పరిష్కారం చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు కె రాజా రమేష్ మోహన్, మండల సర్వేయరు నాగేశ్వరరావు, విఆర్‌ఒలు, గ్రామ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పకడ్బందీగా పంటల నమోదు ప్రక్రియ

### ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

**ప్రజాశక్తి - మార్టూరు, పర్చూరు**

నియోజకవర్గంలో పంటల నమోదు ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అధికారులను ఆదేశించారు. తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న, శనగ పంటలు సాగు చేస్తున్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. పంట నమోదు ప్రక్రియ పూర్తిగా జరిగితేనే రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ది అందుతుందని అన్నారు. అందుకే క్షేత్రస్థాయిలో రైతులను కలిసి అవగాహన కల్పిస్తూ ఈ క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని సూచించారు. రైతు సంక్షమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సీఎం సహాయనిధి చెక్కులు లబ్ధిదారులకు అందజేశారు. ఎమ్మెల్యే సిఫారసు మేరకు ఇంకొల్లు గ్రామానికి చెందిన ఈశ్వరమ్మకు అత్యవసర చికిత్స నిమిత్తం రూ.1,47,143కి ఎల్‌ఒసి, ఇసుకదర్శికి చెందిన వల్లెపు పార్వతికి రూ.1 లక్ష చెక్కును అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు

# రైతు ప్రయోజనాలకే గోడౌన్ ఏర్పాటు

### ఎరువులు, విత్తనాల గోడౌన్ ప్రారంభ సభలో ఎంఎల్ఎ ఆనందబాబు

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**

స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎరువుల గోడౌన్‌ను శాసన సభ్యులు నక్కా ఆనందబాబు ఆదివారం ప్రారంభించారు. జిడిసిఎంఎస్ చైర్మన్ వడ్రణం హరిబాబు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందుబాటులో ఉండేలా గోడౌన్ ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. ఎంఎల్ఎ ఆనంద బాబు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన ఎరువులు సమయానికి అందుబాటులో ఉండడం ద్వారా వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుందని అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధానత ఇస్తుందని అన్నారు. ఈ గోడౌన్ ద్వారా మండలంలోని రైతులకు విస్తృత ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. నియోజకవర్గంలో 1.20 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగౌతున్నాయని అన్నారు. ఆయా సాగు భూముల రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సకాలంలో అందే విధంగా జిడిసిఎంఎస్ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో ఎరువులు సరఫరా చెయ్యాలని చెప్పారు. ప్రతి సొసైటీకి త్రి మెన్ కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతు ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన సేవలు అందించాలని అన్నారు. సొసైటీలో కాని, దీని అనుబంధ శాఖల్లో పని చేసేవారు ఎలాంటి అవినీతి, అక్రమాలకు పాల్పడిన తగిన చర్యలు ఉంటాయని సున్నితంగా హెచ్చరించారు. బాధ్యతగా పనిచేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వేమూరు ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, భట్టిప్రోలు, సూరేపల్లి సొసైటీల చైర్మన్‌లు పరుచూరి రమేష్, గోవర్ధనగిరి సుధాకర్, టిడిపి నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, వాకా శేషుబాబు, వై కరుణ శ్రీనివాసరావు, యరగళ్ళ సాంబయ్య, బట్టు మల్లికార్జునరావు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, నూతక్కి దినకర్ బాబు, సీఈఒలు వేములపల్లి శ్రీనివాసరావు, బొర్రా శ్రీను, రాయన ప్రసాద్, అనగాని ఏడుకొండలు పాల్గొన్నారు.



గోడౌన్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

# విద్యోన్నతి ఫౌండేషన్ ప్రతిభా పరీక్ష





ప్రశ్నాపత్రాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**ప్రజాశక్తి - పంగులూరు**

విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ప్రతిభా పరీక్షకు 57 మంది విద్యార్థులు హాజరయ్యారు. పంగులురు, ముప్పవరం పాఠశాలల హెచ్‌ఎంలు సోమేపల్లి శ్రీనివాసరావు, పుచ్చకాయల ప్రసాద్ ప్రశ్నాపత్రాలు ఆవిష్కరించారు. విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బోడెంపూడి శంకర్ చీఫ్ సూపర్నెంట్‌గా పర్యవేక్షంచారు. కోటపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం వడ్లమూడి వేణుబాబు ఇన్విజిలేటర్‌గా వ్యవహరించారు. మండల స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రూ.10వేలు, 2వ సంవత్సరం రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ఫౌండేషన్ డైరెక్టర్లు ధూళిపాళ్ల వీరనారాయణ, బోడెంపూడి జయశంకర్ తెలిపారు. పంగులూరు మండలంలోని ఆరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుండి 67 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 57 మంది హాజరయ్యారు. ప్రతి ఏటా ఇచ్చే ఐదు రెగ్యులర్ మెరిట్ స్కాలర్షిప్‌లకు అదనంగా చందలూరు గ్రామానికి చెందిన హెచ్‌ఎం పెంట్యాల గంగాధర్ అందించిన విరాళంతో 6వ ఉత్తమ విద్యార్థికి కూడా స్కాలర్షిప్ ఇవ్వనున్నట్లు తెలిపారు. దీంతో ఈ ఏడాది పంగులూరు మండలంలో ఆరుగురు విద్యార్థులకు స్కాలర్షిప్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రావి శ్రీనివాసరావు, ఆరే లక్ష్మయ్య, పి శ్రీను, గాదే అశోక్‌రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ పాల్గొన్నారు.

**ఇంకొల్లు :** స్థానిక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో విద్యోన్నతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రతిభా పరీక్షలు ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుండి 116మంది విద్యార్థులకు గాను 108మంది హాజరయ్యారు. పాఠశాల హెచ్‌ఎం గోగినేని బాలకృష్ణ ప్రశ్నాపత్రాలు ఆవిష్కరించారు. విశ్రాంత హెచ్‌ఎం కరి కమలేశ్వరరావు చీఫ్ సూపరింటెండెంట్‌గా వ్యవహరించారు. విశ్రాంత హెచ్‌ఎం కరి బహ్మాం, విశ్రాంత పిఇటి కరి బ్రహ్మానాయుడు, వడ్డవల్లి ఉదయకుమారి, కొమ్మాలపాటి రాధారాణి ఇన్విజిలేటర్లుగా పరీక్షలు నిర్వహించారు. మండల స్థాయిలో మొదటి ఐదుగురు విద్యార్థులకు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం రు.10వేలు, 2వ సంవత్సరం రు.10వేలు ఆర్థిక సహాయం అందజేస్తామని ఫౌండేషన్ డైరెక్టర్లు ధూళిపాళ వీరనారాయణ, బోడెంపూడి జయశంకర్ తెలిపారు.



ప్రతిభా పరీక్షకు హాజరైన విద్యార్థులు

## 14న గంగవరంలో వైద్యశిబిరం

**ప్రజాశక్తి - ఇంకొల్లు**

ఈనెల 14న భోగి పండుగ రోజున గంగవరంలో రెగ్యులర్ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు కరి బాలచంద్ర తెలిపారు. మంచాల వెంకటరామయ్య, రంగమ్మ విద్య వైద్య వైజ్ఞానిక కళ్యాణ మండపంలో గత 13ఏళ్లుగా ప్రతి 2 నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షలకు వచ్చేవాళ్లు పాత పరీక్ష రిపోర్టులు తీసుకొని రావాలని కోరారు. కొత్తవారైతే ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకొని రావాలని తెలిపారు. ఉదయం 8గంటలకే శిబిరం ప్రారంభం అవుతుందని తెలిపారు. బిపి, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించి 2నెలలకు సరిపడా మందులు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. షుగర్ వైద్యనిపుణులు డాక్టర్ మంచాల రమేష్ బాబు, డాక్టర్ ఎ సాంబయ్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

## నేటి నుంచి గ్రామ సభలు

**ప్రజాశక్తి - పంగులూరు**



ఎంపిడిఒ స్వరూపరాణి

మండలంలోని అన్ని పంచాయితీల్లో ఈనెల 5న సోమ వారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె స్వరూపరాణి ఆదివారం తెలిపారు. స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ల వెంట చెత్త కుప్పలు, మురికి కాలువలు పరిశుభ్రం చేసి గ్రామాలను పరిశుభ్ర వాతావరణంలో ఉంచడమే గ్రామసభల ఉద్దేశమని తెలిపారు. ఉపాధి హామీ పని దినాలు 100 రోజుల నుండి 125 రోజులకు పెంచడం, ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై గ్రామ సభలో చర్చించనున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో ఇంటి పన్నుల చెల్లింపుపై గ్రామ సభల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామని అన్నారు. గ్రామసభల కోసం గ్రామ స్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. గ్రామ సభలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

## రిటైర్డ్ డిప్యూటీ డీఈవో మల్లికార్జునరావు మృతి

**ప్రజాశక్తి-మార్కాపురం**



పి మల్లికార్జునరావు

మార్కాపురం పట్టణానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ డిఇవో పి మల్లికార్జున రావు(86) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మధ్యాహ్నం మతి చెందారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. మల్లికార్జునరావు మృతి పట్ల పలు ఉపాధ్యాయ సంఘాల నేతలు, ప్రముఖులు సంతాపం తెలిపారు. సోమవారం మధ్యాహ్నం ఉదయం 11 గంటలకు మార్కాపురంలోని ఆయన స్వగృహం నుంచి అంతిమయాత్ర బయలుదేరుతుందని, అనంతరం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు.

## విఆర్‌వోలకు పని భారం తగ్గించాలి

**ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్**

వీఆర్వో, వీఆర్‌ఏ, విలేజ్ సర్వేయర్లు అదనపు పనుల ఒత్తిడితో మానసికంగా నలిగిపోతున్నారని, వీరికి పని భారం తగ్గించాలని ప్రకాశం మార్కాపురం వీఆర్‌ఓ సంఘం జిల్లా అధ్యక్షులు వైపి రంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్వోలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా ఏపి రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఆదివారం జూమ్ మీటింగ్ నిర్వహించింది. అందులో భాగంగా గిద్దలూరు మండల విఆర్‌ఓలు గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం నుంచి రాష్ట్ర స్థాయి జూమ్ మీటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్క్ టూ రూల్ గురించి చర్చించుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు నిచ్చినట్లు విఆర్‌ఓ సంఘం జిల్లా అధ్యక్షులు వైపి రంగయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వెంకటేశ్వర్లు, నాగేంద్ర, ఈశ్వర్‌రెడ్డి, వీరనారాయణ, ఖాసీం, పోలయ్య, అచ్చయ్య, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




అవగాహన కల్పిస్తూ నమస్కారం చేస్తున్న స్టేషన్ సిబ్బంది

## వాహనదారులకు పోలీసుల నమస్కారం

**ప్రజాశక్తి-సంతనూతలపాడు**

సంతనూతలపాడు పోలీస్ స్టేషన్ సమీపంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు సంతనూతలపాడు సబ్ ఇన్‌స్పెక్టర్ వేజెండ్ల అజయ్‌బాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది మోటారు సైకిల్ వాహనదారులకు హెల్మెట్‌పై అవగాహన కార్యక్రమం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. చిన్నపాటి నిర్లక్ష్యం కుటుంబాలను రోడ్డున పడేస్తుందని, జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు. హెల్మెట్ ధరించి జాగ్రత్తగా వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త పడొచ్చు అని అన్నారు. హెల్మెట్ లేకుండా నడుపుతున్న వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మండలంలో గ్రామసభలు

**ప్రజాశక్తి-వెలిగండ్ల**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో అయిదో తేదీ సోమవారం ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ ఒక ప్రకటనలో ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాలను పరిశుభ్ర వాతావరణంలో ఉంచడమే ఈ గ్రామసభల నిర్వహణ ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఉపాధి హామీ కార్యక్రమం పని దినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచడం ఉపాధి హామీ పనితీరు తదితర విషయాలపై గ్రామసభలో చర్చించనున్నట్లు తెలిపారు. గ్రామ సభలను మండల ప్రజలు వినియోగించుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రెడ్డిగారి గంగాధర్ కోరారు.

# పాలనలో వడివడిగా అడుగులు

**ప్రజాశక్తి-మార్కాపురం**

వెలిగొండ నిర్వాసిత కాలనీలోని మార్కాపురం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి పాలనలో అడుగులు మొదలవుతున్నాయి. ప్రతి సోమవారం నిర్వహించే 'మీ కోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదికను నేటి సోమవారం నిర్వహించనున్నారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పాల్గొంటారని తెలిసింది. అదే విధంగా మార్కాపురం డిఎస్‌పి కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎస్‌పి కార్యాలయంలోని మీ కోసం కార్యక్రమం ఎస్‌పి వి హర్షవర్ధన్ రాజు నిర్వహించనున్నారు.

మార్కాపురం జిల్లాగా ఏర్పడిన తరుణంలో ఈ ప్రాంత ప్రజలకు సుదూర ప్రయాణం బాధ తప్పింది. ఆర్థిక వ్యయం కూడా తగ్గనుంది. నల్లమల అడవుల నుంచి సముద్ర తీరాన గల ఒంగోలులోని కలెక్టరేట్‌కు మొన్నటి వరకు వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడా పరిస్థితి లేదు. కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాలకు జిల్లా కేంద్రమైన మార్కాపురం ఎటు చూసినా కేవలం 60 కిలోమీటర్ల దూరంలో మాత్రమే ఉంది. ప్రధానంగా రెవెన్యూ శాఖలో బోలెడు సమస్యలతో భూ యజమానులు, రైతులు అవస్థలు పడుతుంటారు.




మార్కాపురంలోని కలెక్టరేట్

స్థానికంగా సమస్య పరిష్కారం కాకపోవడంతో ఉమ్మడి ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలుకు వెళ్లక తప్పదు. రానుపోను సమయం రోజంతా పడుతుండేది. రాత్రయితే బస్సులు లేక మరుసటి రోజు ఇంటికి చేరుకున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. కూటమి ప్రభుత్వం మార్కాపురం జిల్లాగా ప్రకటించడం, గత డిసెంబర్ 31వ తేదీ నుంచి జిల్లా యంత్రాంగం సేవలు అందించేలా చర్యలు తీసుకోవడంతో ఈ ప్రాంత ప్రజలకు సుదూరంలోని ఒంగోలుతో పనిలేకుండా పోయింది. కలెక్టర్ కార్యాలయం, ఎస్‌పి కార్యాలయం దగ్గరవ్వడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## స్టడీ చైర్స్ పంపిణీ

**ప్రజాశక్తి-పీసీపల్లి**

విద్యార్థులకు స్టడీ చైర్స్ మరియు ఐడి కార్డులు శనివారం పంపిణీ చేశారు. పిసిపల్లి జడ్పీ హైస్కూల్‌కు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి గోగడ శ్రీనివాసులు ఈ సంవత్సరం పదో తరగతి చదువుతున్న 80 మంది విద్యార్థులకు స్టడీ చైర్స్, ఉపాధ్యాయులకు అవసరమైన మరో 20 కుర్చీలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఎస్ సుబ్బరామయ్య అధ్యక్షతన సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో ఆర్ శ్రీనివాసులు మాట్లాడారు. గోగడ శ్రీనివాసులు సేవలను పాఠశాల ఉపాధ్యాయులు కొనియాడారు. ప్రభుత్వం సరఫరా చేసిన ఐడి కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## పనిచేసే వారికి ప్రత్యేక గుర్తింపు

**ప్రజాశక్తి-సిఎస్ పురం**

తెలుగుదేశం పార్టీ అభివద్ధి కోసం నిరంతరం శ్రమించే వారికి పార్టీలో తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని మండల టిడిపి అధ్యక్షులు బొబ్బూరి రమేష్ తెలిపారు జిల్లా పార్లమెంటరీ పార్టీ కమిటీలో జిల్లా టిడిపి ఉపాధ్యక్షులుగా బొర్రాజు శ్రీనివాసులు అలాగే ఒంగోలు పార్లమెంటరీ పార్టీ టిడిపి కార్యనిర్వాహణ కార్యదర్శిగా నాగిశెట్టి చెన్నమ్మ చినమాల కొండయ్యలను పార్టీ ప్రకటించింది ఈ సందర్భంగా వారికి పార్టీ కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త ఐక్యంగా పార్టీ అభివద్ధికి కషి చేయాలని సూచించారు జిల్లా పార్టీలో మండలానికి రెండు పదవులు కేటాయించినందుకు జిల్లాటీడీపీ పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డికి పార్టీ నాయకులు కతజ్ఞతలు తెలియజేశారు పార్టీ కోసం శ్రమించే ప్రతి కార్యకర్తకు ప్రత్యేకమైన గుర్తింపు లభిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి సభ్యులు డాక్టర్ బొమ్మన బోయిన వెంకటేశ్వర్లు సింగిల్ విండో అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బోయళ్ల నారాయణరెడ్డి మన్నేపల్లి శ్రీనివాసులు పట్టణ టిడిపి అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి మండల ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు మహబూబ్ బాషా మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కువ్వారపు ఏసురత్నం టిడిపి నాయకులు చావా సుబ్బయ్యచావా శేఖర్ పోకల మాల్యాద్రి రేనాటి వెంకటేశ్వర్లు పఠాన్ ఖాజా వల్లపు శెట్టి వెంకటనారాయణ దొర తిరుపతయ్య సారే వెంకటసుబ్బయ్య తోట చిన్న టిడిపి నాయకులు పాల్గొన్నారు

## పగటి వేళ పెద్ద వాహనాలు రాకూడదు: సిఐ

**ప్రజాశక్తి-కందుకూరు**

కందుకూరు పట్టణంలోకి ఈ నెల నాలుగో తేదీ నుంచి పగటి వేళలలో పెద్ద వాహనాలు అనుమతించడం జరగదని కందుకూరు సిఐ అన్వర్ బాషా తెలిపారు. కందుకూరు పట్టణంలో రోడ్డు డివైడింగ్ పనులు మొదలైన కారణంగా, పనులకు ఆటంకం కలగకుండా ఉండటానికి గాను ఈ నెల 4 నుంచి కందుకూరు పట్టణంలోకి పెద్ద వాహనాలను అనుమతివ్వమని తెలిపారు.

**సర్ సివి రామన్, మేడమ్ క్యూరీ అవార్డు గ్రహీత**

## ఐజక్‌బాబుకు ఘన సత్కారం

**ప్రజాశక్తి-పొదిలి**

గత వారం రాష్ట్ర స్థాయిలో జరిగిన ఒక కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ పిడిఎఫ్ శాసనమండలి సభ్యులు లక్ష్మణరావు చేతుల మీదుగా సర్ సివి రామన్, మేడం క్యూరీ అవార్డు అందుకున్న మర్రిపూడి మండలం కాకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు, జన విజ్ఞాన వేదిక సభ్యులు గుంటూరి ఐజక్‌బాబు దంపతులను ఘనంగా సత్కరించారు. ఆదివారం పొదిలి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి పర్యవేక్షణలో గుంటూరు ఐజాక్‌బాబు దంపతుల సన్మాన కార్యక్రమం జరిగింది. ముందుగా సావిత్రిబాయి పూలే జన్మదిన సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐజాక్ బాబుకు రాష్ట్రస్థాయి అవార్డు రావడం చాలా అభినందనీయమని పలువురు కొనియాడారు. జన విజ్ఞాన వేదిక ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి మాట్లాడారు. సన్మాన గ్రహీత ఐజక్‌బాబు మాట్లాడుతూ సర్ సివి రామన్, మేడం క్యూరీ రాష్ట్ర స్థాయి అవార్డు తనకు రావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సుబ్రహ్మణ్యం, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, మాజీ అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కార్యదర్శి బి దేవప్రసాద్, పొదిలి తాలూకా విశ్రాంత ఉద్యోగుల గౌరవ అధ్యక్షులు వీరారెడ్డి, కార్యదర్శి మదార్‌వలి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కె యలమందారెడ్డి, ఎల్‌ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ చిరంజీవి, హబీబుల్లా ఫౌండేషన్ చైర్మన్ కరీముల్లా బేగ్, విశ్రాంత ఉద్యోగులు మూసా జానీ, సీతారామయ్య, ఉపాధ్యాయులు బీవీ రెడ్డి, ఆంజనేయ చౌదరి, నలబోలు కోటేశ్వరరావు, వెంకటరామయ్య, బి కృపారావు, తిరుపతిరెడ్డి, కుటుంబ సభ్యులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.



గుంటూరి ఐజక్ బాబును సత్కరిస్తున్న ఉపాధ్యాయులు



పూర్ణచంద్రరావుకు గజమాలతో శుభాకాంక్షలు చెబుతున్న మంత్రి డోలా, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సత్య తదితరులు

## దామచర్ల పూర్ణచంద్రరావు పుట్టినరోజు వేడుకలు

**ప్రజాశక్తి-శింగరాయకొండ**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దామచర్ల పూర్ణచంద్రరావు పుట్టినరోజు వేడుకలు ఆదివారంనాడు ఘనంగా నిర్వహించారు. ఒంగోలులోని ఆయన నివాసంలో పుట్టినరోజు వేడుకలకు రాష్ట్ర సాంఘిక సంక్షమ దివ్యాంగుల సీనియర్ సిటిజన్ సంక్షమం మరియు సచివాలయ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి హాజరై దామచర్ల పూర్ణచంద్రరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండేపి నియోజకవర్గంలోని కొండేపి, జరుగుమల్లి, టంగుటూరు, శింగరాయకొండ, మర్రిపూడి, పొన్నలూరు మండలాల నుంచి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున హాజరై పుట్టినరోజు శుభాకాంక్షలు దామచర్ల పూర్ణచంద్రరావుకు తెలిపారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

## ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-యర్రగొండపాలెం**

ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల సమస్యలను ఎలిగెత్తి చాటి వాటి పరిష్కారం కోసం కృషి చేసేది ప్రజాశక్తి దినపత్రిక అని యర్రగొండపాలెం ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం ఆయన తన కార్యాలయంలో 2026-ప్రజాశక్తి పెద్దారవీడు మండల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పెద్దారవీడు మండల నాయకులు యేరువ శేషశయనా రెడ్డి, తోకల ఆవులయ్య, వైసీపీ యర్రగొండపాలెం మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, సర్పంచ్‌లు రామావత్ అరుణాబాయి, సత్తిరెడ్డి, నాయకులు గుమ్మా యల్లేష్, కందూరి గురు, కందూరి కాశీ, పబ్బిశెట్టి శ్రీను, రాంబాబు, మెడబలిమి రాజశేఖర్, షేక్ ఖాసింపీరా తదితరులు పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈఓలు డివిఎల్ నరసింహారావు, కే శివాజీ

## ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సత్కారం

**ప్రజాశక్తి-చీమకుర్తి**

చీమకుర్తి మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా పలువురు మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. స్థానిక దాచూరి రామిరెడ్డి యుటిఎఫ్ కార్యాలయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి యుటిఎఫ్ మహిళా అధ్యక్షురాలు వై ఉమాదేవి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంఈవోలు డివిఎల్ నరసింహారావు, కే శివాజీ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నాయుడుపాలెం జడ్‌పి హైస్కూల్ హెచ్‌ఎం సంపూర్ణ, దేవరపాలెం జడ్‌పి హైస్కూలు హెచ్‌ఎం శిరీషలను ఘనంగా సత్కరించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమం లో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నల్లూరి వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రోజారావు, చలువాది శ్రీనివాసరావు, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, మహిళా ఉపాధ్యాయురాలు ఎన్‌ఎల్ శివ పార్వతి, పి హేమలత, సిహెచ్ జయప్రద, సత్యవతి, రమాదేవి, మహబూబి ,హసీనా, అనురాధ, తుమ్మ శ్రీదేవి, లక్ష్మీరాజ్యం, మాధవి, చల్లా పద్మావతి, హెబాగ్లా, దొంతు శ్రీదేవి, ప్రశాంతి, విజయలక్ష్మి, సుజాత పాల్గొన్నారు.



పిడపర్తి పేరిరెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

## పిడపర్తికి ఘన సన్మానం

**ప్రజాశక్తి - ఇంకొల్లు**

ఆంధ్ర సాంస్కృతి పరిషత్తు నిర్వహిస్తున్న ప్రపంచ 3వ తెలుగు మహాసభలు గుంటూరులో జరుగుతున్నాయి. ఆదివారం జరిగిన కవిత శీర్షికలో ఆంధ్ర సార్వస్థితి పరిషత్తు బాపట్ల జిల్లా సంచాలకులు పిడపర్తి పేరిరెడ్డి కవిత్వాన్ని ప్రదర్శించారు. అందుకు కార్యనిర్వహణ వర్గం ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రముఖ గజల్ గాయకుడు కొత్తగూడెం రాజేష్, దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ పాల్గొన్నట్లు తెలిపారు. మండలంలోని ఇడుపులపాడు యూపీ ఉన్నత పాఠశాల్లో హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు.



తహశీల్దారును కలిసిన ఎన్నికైన నూతన కార్యవర్గం

## విఆర్ఒ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**ప్రజాశక్తి - కారంచేడు**

విఆర్ఒ సంఘం మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులైన ఆదిపూడి విఆర్ఒ వి మత్తయ్య, కారంచేడు విఆర్ఒ డి బుల్లిబాబు తెలిపారు. ఉపాధ్యక్షురాలు కుంకలమర్రు విఆర్ఒ కె మణికమ్మ, సహాయ కార్యదర్శి తిమిడిదపాడు విఆర్ఒ వి సాయిరాం, ట్రెజరర్ దగ్గుబాడు విఆర్ఒ బి శ్రీలక్ష్మ ఎన్నికైనట్లు తెలిపారు. ఎన్నికైన కమిటీ తహశీల్దారు నాగరాజును కలిసి వివరాలు అందించారు.



డైరెక్టర్ ఉత్తర్వులు అందుకుంటున్న టిడిపి అధ్యక్షులు

## నియామక ఉత్తర్వులు అందజేత

**ప్రజాశక్తి - పర్చూరు**

రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన టిడిపి పర్చూరు మండల అధ్యక్షులు షేక్ షంషుద్దీన్‌కు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదివారం ఇసుక దర్శిలోని తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. తనకు డైరెక్టర్ పదవి ఇచ్చేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే ఏలూరికి షంషుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షమానికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు టి నాగేశ్వరరావు, రంగయ్య చౌదరి పాల్గొన్నారు.

## నేటి నుండి రెవెన్యూ క్లినిక్

**ప్రజాశక్తి - పర్చూరు**

స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు అతి త్వరగా, నాణ్యంగా పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్‌ను సోమవారం నుండి ప్రారంభిస్తున్నట్లు తహశీల్దారు పి బ్రహ్మయ్య ఆదివారం తెలిపారు. పిజిఆర్ఎస్ ద్వారా వచ్చే ఫిర్యాదులు పరిష్కరించేందుకు ప్రభుత్వం ఆదేశించినట్లు చెప్పారు. ప్రతి సోమవారం రెవెన్యూ క్లినిక్‌లో ధరకాస్తు చేసుకుని సమస్యలు పరిష్కరించుకోవాలని, రెవెన్యూ క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# 9 నుండి సంక్రాంతి క్రికెట్ కప్ టోర్నమెంట్

- విజేతలకు రూ.6లక్షలు నగదు బహుమతి
- వివిధ రాష్ట్రాల నుండి పోటీలో 16 జట్లు

**ప్రజాశక్తి - మేదరమెట్ల**

మండలంలోని రావినూతలలో సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా అంతర్రాష్ట్ర క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఏడాది 32వ సంక్రాంతి క్రికెట్ కప్ 2026 పోటీలు ఈనెల 9 నుండి 16వరకు 8 రోజులపాటు జరగనున్నట్లు రావినూతల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షుడు కారుసాల నాగేశ్వరరావు తెలిపారు. స్థానిక ఆర్ఎస్‌సిఎ ప్రాంగణంలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ పోటీలు 20-20 ఫార్మేట్‌లో, నాకౌట్ పద్ధతిలో జరుగుతాయని తెలిపారు. పోటీల్లో నాలుగు రాష్ట్రాల నుండి 16 జట్లు పాల్గొననున్నట్లు తెలిపారు. విజేతలకు రూ.6లక్షల నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. మొదటి బహుమతిని సింథైడ్ కంపెనీ రూ.3 లక్షలు, 2వ బహుమతి శ్రీ భ్రమరా గ్రోత్ సిటీ రూ.2 లక్షలు, 3వ బహుమతి ధ్మతి డెవలపర్స్ రూ.లక్ష ఇవ్వనున్నట్లు తెలిపారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి మార్టైం



మాట్లాడుతున్న కారుసాల నాగేశ్వరరావు

చైర్మన్ దామచర్ల సత్య వస్తున్నట్లు తెలిపారు. ఆర్ఎస్‌సిఎ స్టేడియానికి పునాటి బసవయ్య, మోపర్తి వెంకటరావు రూ.20వేలు వెచ్చించి 55 కుర్చీలు బహుకరించినట్లు తెలిపారు. వీరిని అభినందించారు. సినీ యాక్టర్ రఘుబాబు మాట్లాడుతూ టోర్నమెంట్ ఫైనల్‌కు సినీ యాక్టర్స్‌ను తీసుకు వస్తున్నట్లు తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల క్రికెట్ అభిమానులకు వారం రోజులపాటు కనువిందు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పూనాటి వెంకటరావు, ఎడ్లపూడి నరసింహారావు, చేబ్రోలు నాగేశ్వరరావు, రామినేని శ్రీనివాసరావు, కారుసాల బ్రహ్మానందం, ఎస్‌బిఐ అప్పారావు, సుబ్బయ్య పాల్గొన్నారు.

# పిహెచ్‌సిలో సహజ ప్రసవం

**ప్రజాశక్తి - ఇంకొల్లు**

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ గర్భిణీ ఆదివారం సాధారణ ప్రసవం అయ్యారు. ఈ ఏడాది 20 మందికి సాధారణ కాన్పులు చేసినట్లు పిహెచ్‌సి డాక్టర్ అంజలి ప్రజాశక్తికి తెలిపారు. ఒక్క డిసెంబర్ నెలలోనే నలుగురికి సాధారణ కాన్పులు చేసినట్లు తెలిపారు. తమ పరిధిలో గర్భవతులను గుర్తించి ఎఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ద్వారా సుఖప్రసవాలపట్ల అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఎక్కువ పేద కుటుంబాలకు చెందిన గర్భవతు ఆస్పత్రికి కాన్పుల కోసం వస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో కాన్పుల గది కూడా వీలైనంత సౌకర్యవంతంగా ఉంచుతున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెసులుబాటు ఉన్నవారు కూడా సుఖ కాన్పుల వైపు మొగ్గవలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. వైద్యశాల పిసిహెచ్ఓ కోటేశ్వరరావు



ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీకి సాధారణ ప్రసవం

మాట్లాడుతూ తమ ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ ప్రసవాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. తల్లి ఆరోగ్య పరిస్థిని బట్టి శస్త్ర చికిత్స చేయాల్సి వస్తే మెరుగైన వైద్యశాలలకు సిఫార్సు చేయనున్నట్లు తెలిపారు.

# వ్యవసాయ కార్యాలయానికి దారి లేనట్టేనా?

**ప్రజాశక్తి - వేమూరు**

నియోజకవర్గ కేంద్రమైన వేమూరు ఎఒ కార్యాలయానికి దారి లేక సిబ్బంది, రైతులు ఆవస్తులు ఎదుర్కొంటున్నారు. ఎన్నో ఏళ్ల క్రితం దాతలు ఇచ్చిన స్థలంలో ఆనాటి ప్రభుత్వం నిధులు వెచ్చించి కార్యాలయాన్ని నిర్మించింది. ఈ కార్యాలయానికి వెళ్ళటానికి దారి లేకపోవడంతో ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. వర్షాకాలంలో ఈ ఖాళీ స్థలంలో మోకాటి లోతుపైగా వర్షపు నీరు నిలబడుతుంది. అదే నీటిలో కార్యాలయానికి ప్రవేశించాల్సి వస్తుంది. వ్యవసాయ కార్యాలయానికి రైతులు అప్పుడప్పుడు వస్తున్నప్పటికీ నిరంతరం అధికారులు, సిబ్బంది రావడానికి ఎలాంటి దారి లేక ఇబ్బంది పడుతున్నట్లు వాపోతున్నారు. ఆయా గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల సిబ్బంది నిత్యం ఈ కార్యాలయంలో ఏదో ఒక పనిపై వస్తుంటారు. వర్షాకాలంలో సమావేశాలను బయట ఏదో ఒక



దారిలేని వేమూరు వ్యవసాయ శాఖ కార్యాలయం

గ్రామంలోని రైతు సేవ కేంద్రాల్లో ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. పాలకులు మారుతున్న కార్యాలయ రూపురేఖలు మాత్రం మారటం లేదని, అన్ని రంగాల్లో ప్రధానమైన వ్యవసాయ రంగ కార్యాలయం దారి ఏర్పాటుపై ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# పేదలకు భోజనం ప్యాకెట్లు పంపిణీ

**ప్రజాశక్తి-దర్శి**

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక అద్దంకి రోడ్డులోని కనకదుర్గమ్మ గుడి వద్ద గుడిసెల్లో నివాసం ఉన్న 25 మంది నిరుపేద కుటుంబాలకు రూ.3వేలు విలువైన భోజనం ప్యాకెట్లు, స్వీట్, పండ్లు, ఒక లీటర్ వాటర్ బాటిల్ చొప్పున ఆదివారం పంపిణీ చేశారు. ఈ భోజనం ప్యాకెట్లను లయన్స్ క్లబ్ సభ్యుడు బిజ్జం నాగార్జునరెడ్డి సమకూర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ పానుగంటి, బివి సత్యనారాయణగుప్తా, క్లబ్ ట్రెజరర్ గుడిపాటి అశోక్, క్లబ్ ఫస్ట్




భోజనం పాకెట్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వైస్ ప్రెసిడెంట్ చింతా తిరుపతిరెడ్డి పాల్గన్నారు.




పోలీసులు స్వాదీనం చేసుకున్న బియ్యం లారీ

## రేషన్ బియ్యం పట్టివేత

**ప్రజాశక్తి - రేపల్లె**

లారీలో అక్రమంగా తరలిస్తున్న 25 టన్నుల రేషన్ బియ్యాన్ని మండలంలోని ఎన్‌హెచ్ 216 ప్రవేశం వద్ద పోలీసు అధికారులు పట్టుకున్నారు. వేమూరు మండలంలో అమృతలూరు కోటేశ్వరరావు పరిసర గ్రామాల్లో రేషన్ కార్డుదారుల నుంచి కొంత మంది దళారులు బియ్యం కొనుగోలు చేసి రైస్ మిల్లుకు తరలిస్తుంటారు. ఈ నెల 1 నుంచి రేషన్ పంపిణీ ప్రారంభం కావడంతో ఆయా కార్డుదారుల నుంచి కొనుగోలు చేసిన బియ్యాన్ని సొమ్ము చేసుకునేందుకు అక్రమార్కులు సిద్ధమయ్యారు. ఎస్ఐ ఎస్ రాజశేఖర్ సిబ్బందితో ఆదివారం తనిఖీలు నిర్వహిస్తుండగా ఎపి 16పిఎఫ్ 6319 నెంబర్ గల లారీని ఆపారు. తనికి చేయగా 25 టన్నుల పిడిఎస్ బియ్యం ఉండటంతో లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. కాకినాడకు చెందిన ఆకుల శివకృష్ణ మణికంఠ అలియాస్ శివ, కాకినాడకు చెందిన లారీ ఓనర్ కొండమూరి చంద్రరావు చెప్పిన వివరాల ప్రకారం వేమూరు మండలంలో అమర్తలూరి కోటేశ్వరరావు వద్ద 500 బ్యాగుల్లో 25.860 టన్నుల పిడిఎస్ బియ్యం లోడు చేసుకుని కాకినాడ వెళ్తూ ఉండగా మధ్యలో సిఐ మల్లికార్జునరావు, మధ్యవర్తుల సమక్షంలో లారీ సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. రేషన్ బియ్యం లారీని స్వాధీనం చేసుకుని రేపల్లెకు తరలించినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని సిఐ మల్లికార్జునరావు తెలిపారు.



నాగయ్యకు నివాళులర్పిస్తున్న అశోక్ బాబు

## వైసిపి నాయకులు నాగయ్య మృతి

**ప్రజాశక్తి - అమృతలూరు**

మండలంలోని ప్యాపర్రు గ్రామానికి చెందిన వైసిపీ సీనియర్ నాయకులు అచ్చన నాగయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసిపీ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆయన నివాసానికి వెళ్లి నాగయ్య మృత దేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. అశోక్ బాబు తోపాటు పలువురు వైసిపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## నాటికల పోటీలకు సన్నాహక సమావేశం

**ప్రజాశక్తి - యద్దనపూడి**

జనవరి 15, 16, 17, 18 తేదీల్లో అనంతవరం ఎన్‌టిఆర్ కళాపరిషత్ 4వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి నాటికల పోటీలకు సన్నాహక సమావేశం ఆదివారం నాటికల ప్రాగణంలో నిర్వహించారు.పరిషత్ అధ్యక్షుడు రంగా మాట్లాడుతూ గత 3ఏళ్లుగా అందరి సహకారంతో నాటికల పోటీలు విజయవంతంగా సాగాయని తెలిపారు. ఈ సంవత్సారం కూడా విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. 4 రోజుల పాటు జరిగే ఈ నాటిక పోటీల్లో వివిధ నాటిక సమాజాలకు చెందిన 11 నాటికలు ప్రదర్శించనున్నట్లు తెలిపారు. సామాజిక చైతన్య వంతమైన అంశాలతో వాస్తవ పరిస్థితులను ప్రజలకు వివరిస్తూ ప్రదర్శించే నాటికలను ఆదరించాలని కోరారు. జె మోహరావు (శ్రీకారం), కారుమంచి పరిషత్ అధ్యక్షుడు కె రామాంజనేయులు, వరగాని పరిషత్ అధ్యక్షుడు పోపూరి నాగేశ్వరరావు, రావిపాటి సీతయ్య పాల్గొన్నారు.

# ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు

- అక్కరకు రాని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు
- ప్రైవేటు వ్యక్తులకు తక్కువ ధరకే అమ్ముతున్న రైతులు
- కళ్ళల్లోనే కాటా వేస్తున్న రైతులు

**ప్రజాశక్తి-దర్శి**

మండలంలోని లంకోజనపల్లి, బట్లపాలెం, రాజంపల్లి, శామంతిపూడి గ్రామాల్లో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఆ కేంద్రాల్లో ప్రభుత్వం 75 కేజీలు బస్తా రూ.1720కు 17 శాతం తక్కువ తేమ ఉన్న వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుంటారు. అయితే రైతులు కొంతమంది కళ్లాల్లోనే ప్రైవేటు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. శామంతపూడిలో ఇంటి వద్దనే రైతులు కాటాలు వేస్తూ ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ఈ సందర్భంగా వరి పండించిన రైతు పోకూరి రామాంజనేయులు మాట్లాడుతూ తనకు ఎకరా 50 సెంట్లు ఉందన్నారు. తాను వరి నాటితే 45 బస్తాలు పండినట్లు తెలిపారు. తనకు రూ.45 వేలకు పైగా ఖర్చయిందని తెలిపారు. మొత్తం అమ్మితే ఖర్చుకే సరిపోతుందని తెలిపారు. ప్రస్తుతం కుప్పలు, కొట్టుడు కూలిరేట్లు పెరిగాయని తెలిపారు. ఒక బస్తా 74 కేజీలు రూ.1470 లెక్కన ఇంటి వద్ద ఎండబెట్టకుండా, ఆరబెట్టకుండా కొనుగోలు చేస్తున్నందున ఇంటి వద్దనే అమ్ముతున్నట్లు తెలిపారు. 45 బస్తాలు అమ్మితే 74 కేజీలు రూ.60 వేలకు పైగా వస్తాయన్నారు. రూ.50 వేలు ఖర్చు అయినందున పెద్దగా మిగులుదల లేవన్నారు. ఇదే ధాన్యం ప్రభుత్వ కొనుగోలు చేస్తే 17 శాతం తేమ ఉండాలంటే ఎక్కువ రోజులు ఆరబెట్టాలని అన్నారు. అప్పుడు కూడా రూ.1600 లకు కొనుగోలు చేస్తారని, పెద్దగా తేడా లేదని తెలిపారు. అందుకని ఇక్కడే అమ్ముతున్నట్లు తెలిపారు. అదే విధంగా పలువురు రైతులు ఇదే భావన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారుల లెక్క ప్రకారం మండలంలో 9463 ఎకరాలు వరి నాటినట్లు ఎఒ కె రాధా తెలిపారు. మండలంలోని లంకోజనపల్లి, బట్లపాలెం గ్రామాల్లో డీసీఎంఎస్ ద్వారా ఏజెంట్లు కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. రాజంపల్లి, శామంతిపూడి గ్రామాల్లో టొబాకో బ్రోయర్స్ అసోసియేషన్ కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం మద్దతు ధరకు అమ్ముకోవాల్సిన రైతులు కల్లాల్లో ఆరపెట్టకుండా రూ.100 తక్కువకే అమ్ముకుంటున్నట్లు తెలిపారు. రైతులు తమ మద్దతు ధరకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని తెలిపారు. కానీ ప్రతి రైతు రూ.100 తక్కువకే అమ్ముకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు పెట్టినప్పటికీ అవసరాలు రీత్యా తేమ శాతం ఉన్నందున కోసిన వెంటనే అమ్ముకుంటున్నాని తెలిపారు. వ్యవసాయ అధికారులు మానిటరింగ్ చేసి అవగాహన కల్పించినప్పటికీ రైతులకు కాలాల్లోనే తక్కువ ధరకు అమ్ముకోవడం పరిపాటిగా మారింది.



శామంతపూడిలో వడ్లను ప్రవేటుగా అమ్ముకుంటున్న రైతులు

# పరిష్కారం కాని మాలకోడు చెరువు సమస్య

**పరిష్కరించినట్లు ధృవీకరించిన అధికారులు**

**ప్రజాశక్తి - భట్టిప్రోలు**


ఎన్నో ఏళ్లుగా అద్దేపల్లి ఎస్టీ కాలనీ ఆనుకుని ఉన్న మాలకోడు చెరువు సమస్య పరిష్కారం ప్రశ్నార్థకంగా మారింది. అధికారులు, పాలకులు మారుతున్నప్పటికీ మాలకోడు మురుగు సమస్య మాత్రం పరిష్కారం కావడం లేదు. గ్రామంలో ఎస్టి కాలనీ ఆనుకొని ఉన్న నెంబర్ 467/10లోని ప్రభుత్వ చెరువు ప్రస్తుతం చుట్టుపక్కల చెట్లు పెరిగి వర్షపు నీరు ఈ చెరువులోకి చేరి బయటకు వెళ్లే మార్గం లేక దుర్వాసన వెదజల్లుతుంది. ఈ వాసనకు చుట్టుపక్కల గ్రామస్తులు అంటురోగాలకు గురవుతున్నట్లు చెబుతున్నారు. ఈ చెరువు నుండి వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గాన్ని కొందరు గ్రామస్తులు ఆక్రమించి ఇళ్లు నిర్మించుకున్నారు. దీనిలో నీరు ఆదేపల్లి సిసి రోడ్డు క్రిందగా తూముల ద్వారా కనగాల అప్లుయేంట్ మురుగు కాలువలోకి పారుతుంది. దీంతో చుట్టుపక్కల గ్రామంలో నీరు చెరువులోకి చేరి పక్కనే ఉన్న గిరిజన కాలనీని సైతం వర్షాకాలంలో ముంచెత్తుతుంది. గిరిజనులు కావడంతో వీరి బాధ, సమస్యను పరిష్కరించడానికి ఏ ఒక్కరు ముందుకు రాకపోగా వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఆక్రమణలు తొలగించి నీరు బయటకు వెళ్లే మార్గాన్ని చూపి సమస్య పరిష్కారం చేయాలని పదేపదే అధికారులు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినప్పటికీ పట్టించుకున్న నాధుడే లేదని వాపోతున్నారు. రెండెకరాలకు పైగా ఉన్న ఈ భూమిలో కొందరు గ్రామస్తులు ఇళ్లు నిర్మించుకోవడంతో వారికి ప్రభుత్వం పొజిషన్ అందజేసింది. కాదా మిగిలిన అర ఎకరం పైగా ఉన్న చెరువు ప్రస్తుతం చుట్టుపక్కల వారికి మురుగు కూపంగా మారి దోమలు వృద్ధి చెందుతూ అంటువ్యాధులకు కారణం అవుతుంది. దీని కారణంగా ఈ చెరువును ఆనుకునీ ఉన్న ఎస్టీ కాలనీ ఇళ్లు చెరువులో కలిసిపోయాయి.



అద్దేపల్లిలోని మలకోడు చెరువు

**పరిష్కరించాలని పిజిఆర్ఎస్ ఫిర్యాదు**

మాలకోడు చెరువుతో ఎదురవుతున్న సమస్యను పరిష్కరించాలని చుట్టుపక్కల గ్రామస్తులు, గిరిజనులు అనేకమార్లు పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. కానీ ఫిర్యాదుకు సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించకపోగా ఫిర్యాదులో తప్పుడు సమాధానంతో ఉన్నతాధికారులకు అప్పగించటం కోసం మెరుపు. ఈ చెరువును సర్వే చేసి ఎంత అక్రమనకు గురైందో? దానిలో మురుగు నీరుపారుదల అయ్యే ప్రాంతాన్ని విడగొట్టి ఆక్రమణలు తొలగించి మురుగు పారుదలకు తూములు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆ పిజిఆర్ఎస్ ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ ఆ సమస్య పరిష్కరించకుండానే స్థానిక అధికార పార్టీ నేతల అండతో పరిష్కరించినట్లు ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారాన్ని ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి అద్దేపల్లి మాలకోడు చెరువుతో పొంచి ఉన్న ప్రమాదాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టాలని గిరిజన యానాదులు, చుట్టుపక్కల గ్రామస్తులు కోరుచున్నారు.



బాపట్ల జిల్లా

ఫిర్యాదు నెం: BPT202512151710, భట్టిప్రోలు-2 ...

తేది: 22.12.2025

| | |
|---|---|
| ఫిర్యాదు నెం &తేది | BPT202512151710 & 15.12.2025 |
| అర్జీదారు పేరు | వల్లం. రామరాజు |
| అర్జీదారు ఫోన్ నెం | 9052728082 |
| ఫిర్యాదు వివరములు | Silt cleaning & "Drain out going" Kaluva funds sanctioning for culvert. |
| పరిష్కార నివేదిక | చెరువు పొంగినప్పుడు నీరు వెళ్ళే మార్గంలో జరిగిన ఆక్రమణను మండల సర్వేయర్ వారి ద్వారా సర్వే చేయించి సమస్య పరిష్కరించబడునని పూర్వమే అర్జీదారునకు తెలియజేయటమైనది. మండల సర్వేయర్ ... |

సమస్య పరిష్కారం కాకుండానే పరిష్కరం చేసినట్లు అధికారులు ఇచ్చిన పత్రం

# అలంకారప్రాయంగా మారిన బోర్లు

- దాహార్తి తీర్చాలంటున్న ప్రజలు
- పట్టించుకోని అధికారులు

**ప్రజాశక్తి - తర్లుపాడు**

మండలంలోని కేతగుడిపి గ్రామంలో మంచినీటి బోర్లు అలంకార ప్రాయంగా మారాయి. తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీటి బోర్లు, బోర్ల వద్ద ఉన్న ప్యానెల్ బోర్డులు మరమ్మత్తులకు గురి కావడంతో నీళ్లు లేక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గుక్కెడు నీళ్ళ కోసం నోళ్లు తెరిచి వేడుకుంటున్నారు. బోర్ల నుండి పైపులు పీకి బయట వేయడంతో అవి ఎండకు ఎండి, వానకు, మంచుకు తడిసి తుప్పు పట్టి పోతున్నాయి. గ్రామాల్లో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బోర్లు వేస్తున్నప్పటికీ వాటి నిర్వహణ మాత్రం మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు అప్పగించారు. గ్రామాల పరిధిలో బోర్లు చెడిపోతే బాగుచేయడానికి మండల పరిషత్, పంచాయతీ నిధుల నుంచి వెచ్చించాలి. కానీ పంచాయతీలో నిధులు ఉన్నప్పటికీ మరమ్మత్తులు చేయించడంలో అధికారులు నెలలు తరబడి పట్టించుకోక పోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో నీరు రాకపోవడంతో పొలాల్లోంచి బురద నీళ్లు తెచ్చుకోవాల్సి వస్తుందని గ్రామ ప్రజలు వాపోతున్నారు. తాగడానికి నీళ్లు లేక, పొలాల్లో బావులు లేక గ్రామ వాసులు నానా యాతన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోర్లకు మరమ్మత్తులు చేయించాలని, ప్రజలకు నీటి కష్టాలు తొలగించాలని కోరుతున్నారు.



చెడిపోయిన బోరును చూపిస్తున్న గ్రామ ప్రజలు



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డాక్టర్ జమాల్‌నాయక్

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-దర్శి**

జమాల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, జమాల్ హెల్త్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ సౌజన్యంతో ప్రచురించిన ఎపిటిఎఫ్ ప్రకాశం జిల్లా క్యాలెండర్లను డాక్టర్ జమాల్‌నాయక్, డాక్టర్ ఎస్ఎం భాషలచే ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెవిజి కీర్తి, జిల్లా అధ్యక్షులు బి వెంకటరావు, రాష్ట్ర మాజీ కౌన్సిలర్ వి బాలాజీ, జిల్లా కార్యదర్శులు బి విక్రమ్‌నాగార్జున, ఎ గురు లింగం, వి పీర్‌సాహెబ్, మండల ప్రధాన కార్యదర్శి బద్రి రామాంజనేయులు, కోశాధికారి బుర్రి శ్రీనివాసులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న జెడ్‌పిటిసి నర్రా సుబ్బయ్య

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**ప్రజాశక్తి - నిజాంపట్నం**

మండలంలోని అముదాలపల్లి పంచాయతీ బాపయ్య నగర్‌లో రూ.10 లక్షల జడ్పీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. కార్యక్రమంలో తెలుగు యువత మండల అధ్యక్షుడు పందరబోయిన శ్రీనివాసరావు, టీడీపీ గ్రామ అధ్యక్షుడు మరక నాగరాజు, సర్పంచ్ నర్రా కృష్ణ, ఎంపీటీసీ ముసలారెడ్డి, పందరబోయిన వెంకటేశ్వరరావు (టీచర్), టీడీపీ నాయకులు కుమారస్వామి, బెల్లంకొండ ఆదిశేషు, నర్రా వెంకటేశ్వరరావు, బన్నీ, కన్నెటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



హాస్పటల్ ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

## లైఫ్‌లైన్ హాస్పిటల్ ప్రారంభం

**ప్రజాశక్తి-దర్శి**

నరసరావుపేట పట్టణంలో ఎస్ఆర్‌కెటి జంక్షన్ సమీపంలో శనివారం నూతనంగా ఏర్పాటు చేసిన లైఫ్‌లైన్ హాస్పటల్‌ను తెలుగుదేశం దర్శి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత సాగర్ ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీ రామినేని సుదీర్, డాక్టర్ శ్రీరామినేని హిందూజ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాది రజిని

## సౌమ్య మృతిపై విచారణ చేయాలి

**ప్రజాశక్తి - చీరాల**

కాన్పు అనంతరం మృతి చెందిన కొత్తపేటకు చెందిన పి సౌమ్య మృతిపై అధికారులు విచారణ చేయాలని హైకోర్టు న్యాయవాది, జనసేన ప్రతినిధి కె రజని కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం వసంతరావు ఆధ్వర్యంలో సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పండాలనేని సౌమ్య (30)ను గత డిసెంబర్ 16న కాన్పు నిమిత్తం పట్టణంలోని ఓ ప్రవేటు వైద్యశాలలో చేర్పించారని తెలిపారు. ఆమె సిజేరిచన్ కాన్పులో పాపకు జన్మనిచ్చిందని అన్నారు. కాన్పు అనంతరం తీవ్ర అస్వస్థతకు గురైందని, పరిస్థితి విషమించిందని పట్టణంలోని మరో ప్రైవేటు వైద్యశాలకు తరలించారని తెలిపారు. అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం గుంటూరు హాస్పిటల్‌కు సిఫార్సు చేయడంతో గుంటూరు తీసుకెళుతుండగా మార్గమధ్యలో చనిపోయారని అన్నారు. డిసెంబర్ 16న జరిగిన ఘటనపై డిసెంబర్ 30న ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఆమె కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేశారని అన్నారు. నేటి వరకు ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ఆమె మృతికి గల కారణాలను విచారించి చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో మృతురాలు సౌమ్య తండ్రి ఏడుకొండలు, ఎం ప్రతాప్, ఎం రాజా పాల్గొన్నారు.


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీతారామయ్య, మండవ మురళీకృష్ణ

## క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

నగరంలోని బృందావనం ఫంక్షన్ హాల్‌లో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం అధ్యక్షులు మండవ మురళీకృష్ణ అధ్యక్షత వహించారు. విశిష్ట అతిథిగా ప్రకాశం జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ అధ్యక్షులు కామేపల్లి సీతారామయ్య విచ్చేశారు. టిఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మన్నం శ్రీనివాస్ రూపొందించిన సంఘం వెబ్ సైట్‌ను ఆంధ్రప్రదేశ్ కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చనూతల గోపీచంద్ ఆవిష్కరించారు. విద్యార్థులకు చదువుల నిమిత్తం స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుమారు ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుండి రెండు వేల మందికి పైగా హాజరయ్యారు.

## నేత్ర దానం

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

మద్దిపాడు మండలం ఇనమామెళ్ళూరు గ్రామ నివాసి వాకా వెంకటరామిరెడ్డి(88) వృద్ధాప్యం కారణంగా శనివారం మరణించాడు. ఆయన కుమారులు సుబ్బారెడ్డి, కోటిరెడ్డి, కుమార్తె పద్మావతి కోరిక మేరకు అల్లుడు, జె.వి.వి నాయకుడు ఎస్.వి.రంగారెడ్డి వెంకటరామిరెడ్డి నేత్రాలను ఎల్.వి.ప్రసాదు కంటి ఆసుపత్రికి దానం చేశారు. ఒంగోలు ప్రభుత్వ వైద్యకళాశాలలో ఏర్పాటు చేసిన ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రి కార్నియా కలెక్షన్ సెంటర్ నుండి టెక్నీషియన్ రాజు హాజరై వెంకట రామిరెడ్డి నేత్రాలనుండి రెండు కార్నియాలను సేకరించారు.

## తాడేపల్లిలో వైసిపి నేతలతో రవిబాబు భేటీ

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

తాడేపల్లిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ కార్యాలయ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, అధికార ప్రతినిధి శివశంకర్‌లను ఒంగోలు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ చుండూరి రవిబాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సందర్భంగా పార్టీ కార్యకలాపాలపై విస్తృత చర్చ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యంగా కార్యక్రమాలపై సమీక్ష జరిపారు. అలాగే నియోజకవర్గంలో పార్టీ కమిటీల నిర్మాణం, కార్యకర్తల చైతన్యం, ప్రజలతో అనుసంధానాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అంశాలపై దృష్టి సారించారు.

# దాచూరి మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

దాచూరి రామిరెడ్డి రెగ్యులర్ మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. ఒంగోలు నెల్లూరు బస్టాండ్ సమీపంలోని టిటిడి కళ్యాణ మండపంలో ఆదివారం ఉదయం ఐదు గంటలకే నిర్వాహకులు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. బిపి, షుగర్, ఫిట్స్, పక్షవాతం రోగులకు జిబిఆర్ ఫౌండేషన్ స్ఫూర్తి, యుటిఎఫ్ సహకారంతో దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంపుకు 1680 మంది పేషంట్లు హాజరై వైద్యసేవలు పొందారు. ఈ క్యాంపుకు ప్రముఖ వైద్యులు డా.గోపాళం శివన్నారాయణ, డా.బి. హరిబాబు, డాక్టర్ చాపల వంశీకష్ణ, డాక్టర్ ఎస్. సందీప్ ప్రకాష్, డాక్టర్ జి చైతన్య, డాక్టర్ అవినాష్ పాటు పలువురు వైద్యులు పాల్గొని వైద్య సేవలు అందించారు. ఈ క్యాంప్‌లో 2 నెలలకు సరిపడా మందులు రూ.200కే అందజేశారు. అవసరమైన రోగులకు అతి తక్కువ ధరకు ఇన్సులిన్ అందజేశారు. ఈ సందర్భంగా క్యాంప్ కన్వీనర్ మాదాల వెంకటరావు మాట్లాడుతూ దాచూరి రామిరెడ్డి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిబిఆర్ ఫౌండేషన్ సహకారంతో మెడికల్ క్యాంపును క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహణకు రూ 10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బి జవహర్(చీమకుర్తి), రాపర్లకు చెందిన ఢాకా చింపిరిరెడ్డి వెంకమ్మల జ్ఞాపకార్థం అందించిన ఢాకా సుబ్బారెడ్డికి, రూ.1500 అందించిన గంగిశెట్టి వెంకటసుబ్బయ్యకు వెంకటరావు కృతజ్ఞతలు తెలిపారు. కాగా మెడికల్ క్యాంపు నిర్వహణలో స్వచ్ఛందంగా సేవలందించిన 120 మంది ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలను వెంకట్రావు అభినందించారు.


మెడికల్ క్యాంపులో వైద్యసేవలందిస్తున్న డాక్టర్లు

# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు

### కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు ప్రతి మండలం, రెవిన్యూ డివిజన్ లలో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లాలోని రైతులు తమ భూమి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. రైతులు తమ సమస్యలపై సంబంధిత తహసిల్దార్, రెవెన్యూ డివిజన్, కలెక్టర్ కార్యాలయాల వద్ద పరిష్కారం పొందవచ్చున్నారు. ప్రతి సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి మీరు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలన్నింటిని పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో పొందే సేవలకు ప్రభుత్వం నిర్దేశించిన నామమాత్రపు రుసుము కేవలం రూ.40 నుంచి రూ.100లు చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చున్నారు. అలాగే రెవిన్యూ డివిజన్ అధికారి కార్యాలయాల్లో పొందే సేవలపై ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఇదే పద్ధతిలో రెవెన్యూ క్లినిక్ ద్వారా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పొందే సేవలపై కలెక్టరేట్‌కు వెళ్లి కేవలం రూ.40 నుంచి రూ.100లు నామమాత్రం రుసుము చెల్లించి తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నేడు కలెక్టరేట్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**ప్రజాశక్తి-బాపట్ల జిల్లా**

ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలపై ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని జిల్లా డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని, జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివిజన్‌లో, మండల తహాశీల్దార్ల కార్యాలయాలలోను తహాశీల్దార్లు, ఎంపీడిఓలు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు అందజేసిన అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని తెలిపారు.



ప్రదర్శనలో పాల్గొన్న నాయకులు

## 'సిఐటియు' ప్రదర్శనలో జిల్లా నేతలు..

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

విశాఖపట్నంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభల సందర్భంగా ఆదివారం నాడు నిర్వహించిన భారీ ప్రదర్శనకు ప్రకాశం జిల్లా నుంచి 104 మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్మిక హక్కులు, ఉద్యోగ భద్రత, ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలనే సంకల్పంతో జరిగిన ఈ ర్యాలీలో కార్మికుల నినాదాలు మార్మోగాయి. ఈ ప్రదర్శనకు సిఐటియు ప్రధాన కార్యదర్శి రవివర్మ, జాను, సుధాకర్ నాయకత్వం వహించగా, సిఐటియు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు పాల్గొని కార్మిక వర్గ హక్కుల పరిరక్షణే లక్ష్యంగా సాగుతున్న ఈ మహాసభలు దేశవ్యాప్తంగా ఉద్యమాలకు కొత్త ఊపునిస్తాయని అభిప్రాయపడ్డారు.

## హెల్మెట్ తప్పనిసరి: సిఐ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించటం తప్పనిసరి అని ట్రాఫిక్ సిఐ జగదీష్ పిలుపునిచ్చారు. 37వ జాతీయ రహదారి భద్రత కార్యక్రమంలో భాగంగా సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ జైరాం అమరబాబు ఆధ్వర్యంలో నార్త్ బైపాస్ కూడలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 'స్విమ్స్' ఫ్యామిలీ హెల్త్ కార్డులు పంపిణీ

**ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్**

నగరంలోని స్విమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అండ్ డయాబెటిస్, ఒబేసిటి కేర్ సెంటర్‌లో ఫ్యామిలీ హెల్త్ కార్డులను హాస్పిటల్ ఎండీ డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు ఆదివారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎండీ డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ హెల్త్ కార్డు కలిగిన వారికి ఓపీ సేవలు, ల్యాబ్ పరీక్షలు, ఇన్‌పేషెంట్ సేవలు, ఫార్మసీలో రాయితీ ఇస్తామని తెలిపారు. తమ హాస్పిటల్‌లో అతి తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక బరువు ఉన్న వారికి గుండె జబ్బులు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని, తమ హాస్పిటల్‌లో తక్కువ ఖర్చుతో అధిక బరువు తగ్గించేలా ట్రీట్‌మెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు.


హెల్త్ కార్డు అందజేస్తున్న స్విమ్స్ డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు

# మార్కెటింగ్ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

**- రైతు సంక్షమ కేంద్రంగా మార్కెటింగ్ శాఖ సేవలు...**
**- మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వరలక్ష్మి**

**ప్రజాశక్తి-ఒంగోలు సిటీ**

ప్రకాశం (ఒంగోలు-మార్కాపురం) జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను రైతు సంక్షమానికి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ విస్తృత చర్యలు చేపడుతోందని జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. వరలక్ష్మి వెల్లడించారు. మార్కెట్ యార్డుల అభివృద్ధి, నిల్వ సామర్థ్య పెంపు, ధరల పతన సమయంలో మార్కెట్ ఇంటర్వెన్షన్, గిట్టుబాటు ధర రాని వేళ రైతులకు ఋణ సదుపాయం వంటి చర్యలతో రైతులకు అండగా నిలుస్తున్నామని ఆమె తెలిపారు. మార్కెటింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని ప్రజాశక్తితో ముఖాముఖిలో వివరించారు.

**మౌలిక సదుపాయాలు..**

ప్రకాశం జిల్లాలో 10 వ్యవసాయ మార్కెట్ కమిటీల పరిధిలో 10 ప్రధాన మార్కెట్ యార్డులు, సబ్ మార్కెట్ యార్డులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 233.40 ఎకరాలు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ వ్యవసాయోత్పత్తులను విక్రయించుకునేలా చుట్టూ ప్రహరీ గోడలు, అంతర్గత రహదారులు, గోదాములు, ప్లాట్‌ఫారాలు వంటి కనీస మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశాం.

**రైతులకు భరోసా**

జిల్లాలోని మార్కెట్ యార్డులలో 41,505 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన 42 గోదాములు అందుబాటులో ఉన్నాయి. ధరలు అనుకూలంగా లేని సమయంలో రైతులు తమ పంటను తక్షణమే అమ్మాల్సిన పరిస్థితి లేకుండా నిల్వ చేసుకుని, గిట్టుబాటు ధర లభించినప్పుడు విక్రయించుకునేందుకు ఈ గోదాములు దోహదపడుతున్నాయి.




**మిర్చి మార్కెట్ యార్డ్ ఏర్పాటు దిశగా...**

మార్కాపురం, దర్శి, పొదిలి, గిద్దలూరు, వై.పాలెం, కంభం ప్రాంతాల్లో దాదాపు 20 వేల హెక్టార్లలో మిరప సాగు అవుతుంది. మిర్చి రైతుల అవసరాల దృష్ట్యా గుంటూరు తరహాలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మిర్చి మార్కెట్ యార్డ్ ఏర్పాటు ప్రతిపాదన ఉంది. అక్కడ 14.93 ఎకరాల భూమి అందుబాటులో ఉండటంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయి. ఈ మేరకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి చర్యలు చేపడతాము.